

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ
తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం
సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 211 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | బుధవారం 20 నవంబర్ 2024 | వెల : 4/-



## రక్షణ కల్పించండి!

- రాష్ట్రపతి వెంటనే జోక్యం చేసుకోవాలి
- అప్పుడే మణిపుర్‌లో మళ్లీ శాంతి: మల్లికార్జున ఖర్గే
- హింసాత్మక ఘటనల్లో 300 మంది ప్రాణాలు కోల్పోయారన్న ఖర్గే
- ప్రజలు తిరిగి గౌరవంగా, ప్రశాంతంగా ఇళ్లకు వెళ్లేలా చూడాలని రాష్ట్రపతికి విజ్ఞప్తి

## అభివృద్ధి పనులను అడ్డుకుంటే
# ఊరుకునేది లేదు

### రాహుల్ గాంధీని చూసి కేసీఆర్ బుద్ధి తెచ్చుకోవాలి
### ఒక్కసారి ఓడిస్తే ప్రజలకు మొహం చూపరా?
### కుట్రలు, కిరాయి రౌడీలతో అభివృద్ధి పనులను అడ్డుకుంటున్నారు

- హన్మకొండ ప్రజాపాలన విజయోత్సవ సభలో సీఎం
- కేసీఆర్ ఫాంహౌస్‌లోనే ఉండాలని సీఎం ఎద్దేవా
- పది నెలల కాలంలో కేసీఆర్ ఇంట్లో నలుగురు ఉద్యోగాలు కోల్పోయారని వ్యాఖ్య
- తెలంగాణను అవమానించిన మోదీకి ఊడిగం చేస్తున్నారు
- కిషన్ రెడ్డిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన రేవంత్ రెడ్డి
- సికింద్రాబాద్ ప్రజలు గెలిపిస్తే ఎందుకు పట్టించుకోవడం లేదని నిలదీత
- మూసీని బీజేపీ నేతలు ఎందుకు వ్యతిరేకిస్తున్నారని ప్రశ్న



వరంగల్

ఉత్తర తెలంగాణకే తలమానికంగా వరంగల్ అభివృద్ధి చెందుతుందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. వరంగల్‌ను అభివృద్ధి చేస్తే సగం తెలంగాణను అభివృద్ధి చేసినట్లేనని అన్నారు. విమానాశ్రయంతో వరంగల్ రూపురేఖలు మారను న్నాయని తెలిపారు. చాలా రాష్ట్రాల్లో నాలుగైదు విమానాశ్రయా లు ఉన్నాయని.. కానీ తెలంగాణలో మాత్రం ఇప్పటివరకు ఒకేఒక విమానాశ్రయం ఉందని చెప్పారు. గత ప్రభుత్వం చేయని పనులు మేం చేస్తుంటే కొందరు కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. హనుమకొండలోని ఆర్ట్స్ - మిగతా3లో



## పడిపోతున్న ఉష్ణోగ్రతలు

- ఈ జిల్లాల ప్రజలు జాగ్రత్త
- పలు జిల్లాలకు అలర్ట్ – రాబోయే రోజుల్లో మరింత పెరగనున్న చలి
- తెల్లవారుజామున రోడ్లపై ఏమీ కనిపించలేనంతగా మంచు కమ్మేస్తోంది
- ఉత్తర తెలంగాణ జిల్లాల్లో చలి తీవ్రత అధికం

వరంగల్

రాష్ట్రంలో చలి పులి పంజా విసురుతోంది. గత రెండు రోజులుగా రాష్ట్రంలో చలి ప్రభావం పెరిగింది. తెల్లవారుజామున రోడ్లపై ఏమీ కనిపించలేనంతగా మంచు కమ్మేస్తోంది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో చలి తీవ్రత అధికంగా ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారి ధర్మరాజు తెలిపారు. కనిష్ఠ ఉష్ణోగ్రతలు - మిగతా3లో

## కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ జీవో రద్దు



- కానీ వారికి మినహాయింపు
- సెక్షన్ 10ఏ ప్రకారం తీసుకొచ్చిన జీవో 16ను కొట్టేసిన హైకోర్టు
- కానీ ఇప్పటివరకు ఉద్యోగులను తొలగించొద్దని హైకోర్టు రాష్ట్రప్రభుత్వానికి ఆదేశం
- ప్రతిభ ఉన్నవాళ్లకు ఉద్యోగం దక్కలేదు
- క్రమబద్ధీకరణను కొట్టివేసి.. నోటిఫికేషన్ల ద్వారా నియామకాలు చేపట్టేలా ప్రభుత్వాన్ని ఆదేశం


హైదరాబాద్

కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించడానికి తీసుకొచ్చిన సెక్షన్ 10ఏ ను హైకోర్టు కొట్టేసింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న చట్టానికి సవరణ తెస్తూ గత ప్రభుత్వం సెక్షన్ 10ఏ తీసుకొచ్చింది. దీని ద్వారా కాంట్రాక్టు ఉద్యోగులను, క్రమబద్ధీకరించడం చట్ట విరుద్ధమని హైకోర్టు తీర్పు వెలువరించింది. అయితే ఈ సెక్షన్ ద్వారా ఇప్పటికే క్రమబద్ధీకరించిన ఉద్యోగులను మాత్రం తొలగించొద్దని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఇక నుంచి భర్తీ చేసే ప్రభుత్వ ఉద్యోగాలన్నీ చట్ట ప్రకారం చేపట్టాలని.. కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించడం ద్వారా కాదని హైకోర్టు పేర్కొంది. గత ప్రభుత్వంలో కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరిం చడాన్ని సవాలు చేస్తూ హైకోర్టులో పలు పిటిషన్లు - మిగతా3లో



## దేశంలోనే తొలి మిథనాల్ తయారీ ప్లాంట్


- థర్మల్ విద్యుత్ కేంద్రం ద్వారా ఏర్పాటు
- కోల్ ఇండియా ప్రైవేటు సంస్థలతో కలిసి చేసిన ప్రయోగం సఫలమైతే భారీ మిథనాల్ యూనిట్ స్థాపించాలని ప్రణాళికలు
- తెలంగాణలోని మంచిర్యాల జిల్లా పెగడపల్లిలో గల సింగరేణి థర్మల్ విద్యుత్కేంద్రం పక్కనే ఈ ప్లాంటును నిర్మిస్తోంది.






## పొగమంచుతో
## కానరాని దారి

- ఒక్కదాన్నొకటి ఢీకొన్న వాహనాలు
- ఢిల్లీ కాలుష్యం ఎఫెక్ట్ - వర్చువల్‌గానే జడ్జీల వాదనలు
- ఢిల్లీలో వాయు కాలుష్యం కారణంగా న్యాయవాదులకు కీలక సూచనలు చేసిన భారత సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా
- ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో 500 దాటిన వాయు నాణ్యత సూచీ
- వర్క్ ఫ్రమ్ హోం ఇచ్చిన పలు ప్రైవేటు కంపెనీలు, కార్పోరేట్ సంస్థలు
- తదుపరి ఆదేశాల వరకు వర్క్ ఫ్రమ్ హోం కొనసాగుతుందని స్పష్టీకరణ



## ఈ ఎన్నికల్లో సంతాల్
## గిరిజనులే కీలకం

- ఝార్ఖండ్ ఎన్నికల్లో కుటుంబ సభ్యుల మధ్యే పోటీ
- ఫలితాలను తేల్చేది సంతాల్ గిరిజనులే!
- ఝార్ఖండ్ రెండో విడతలో 38 స్థానాలకు ఎన్నికలు

# రక్షణ కల్పించండి!

మణిపుర్‌లో శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయని వెంటనే జోక్యం చేసుకోవాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కోరారు. ఈ మేరకు రాష్ట్రపతికి రెండు పేజీల లేఖ రాశారు. మణిపుర్ ప్రజలు ప్రశాంత వాతావరణంలో, గౌరవంగా తమ ఇళ్లలో జీవించేలా చర్యలు తీసుకోవాలని ఆయన రాష్ట్రపతి ముర్మును కోరారు. గత 18 నెలలుగా మణిపుర్ ప్రజలకు భద్రత కల్పించడంలోనూ, శాంతిభద్రతల పరిరక్షణలోనూ కేంద్రం, మణిపుర్ ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఖర్గే ఆరోపించారు. హింసాత్మక ఘటనల్లో మహిళలు, పిల్లలు, నవజాత శిశువులు సహా 300 మంది ప్రాణాలు కోల్పోయారని ఖర్గే పేర్కొన్నారు. పైగా లక్ష మంది ప్రజలు నిరాశ్రయులయ్యారని, బలవంతంగా తమ ఇళ్లను వదిలి శిబిరాల్లో తలదాచుకుంటున్నారని రాష్ట్రపతికి రాసిన లేఖలో ఖర్గే వివరించారు.





**రక్షణ కల్పించండి!**

మణిపుర్ ప్రజల వేదన కొనసాగుతూనే ఉందని ఖర్గే ఆ లేఖలో పేర్కొన్నారు. రాజ్యాంగ పరిరక్షకురాలిగా వెంటనే జోక్యం చేసుకుని మణిపుర్ ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ కల్పించాలని ఖర్గే రాష్ట్రపతిని కోరారు. రాష్ట్రపతి జోక్యంతో మణిపుర్ ప్రజలు మళ్లీ తమ ఇళ్లలో గౌరవంగా, ప్రశాంత వాతావరణంలో జీవించే పరిస్థితులు తిరిగి నెలకొంటాయని ఖర్గే ఆశాభావం వ్యక్తంచేశారు.

**మణిపుర్ సీఎం రాజీనామా చేయాల్సిందే: ఇరోమ్ షర్మిల**

మణిపుర్?లో శాంతిభద్రతలు పునరుద్ధరించడంలో ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ పూర్తిగా విఫలమయ్యారని పౌరహక్కుల నేత, మణిపుర్ ఉక్కు మహిళ ఇరోమ్ షర్మిల ధ్వజమెత్తారు. రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులకు బాధ్యత వహిస్తూ, వెంటనే సీఎం రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షను దృష్టిలో ఉంచుకొని, ఇక్కడ సమస్యల పరిష్కారం కోసం ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో శాంతిని పునరుద్ధరించాల్సిన అవసరాన్ని ఆమె నొక్కి చెప్పారు. మోదీ సర్కార్? తీరును కూడా ఇరోమ్ షర్మిల తప్పుబట్టారు. మూడోసారి ఎన్నికైన తర్వాత ప్రధాని మోదీ అన్ని రాష్ట్రాల్లోనూ పర్యటిస్తున్నారని, కానీ, మణిపుర్ ఎందుకు రావడం లేదని ఆమె ఘాటుగా ప్రశ్నించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రధాని, అన్ని రాష్ట్రాలను సమాన దృష్టితో చూడాలన్నారు. మోదీ జోక్యం చేసుకుంటేనే మణిపుర్ సంక్షోభానికి పరిష్కారం లభిస్తుందని ఆమె అభిప్రాయపడ్డారు.

# పొగమంచుతో కానరాని దారి

**ఇంటర్నెట్ డెస్క్:** పశ్చిమ ఉత్తర్రప్రదేశ్‌లో వాతావరణ కాలుష్యం పలుచోట్ల రోడ్డు ప్రమాదాలకు దారి తీసింది. మంగళవారం దారి కానరాక కార్లు, ఇతర వాహనాలు ఒకదాన్నొకటి ఢీకొన్నాయి. అక్కడి ఎక్స్‌ప్రెస్ వేలపై జరిగిన వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు బైకర్లు అసువులు బాసారు. దీంతో, అప్రమత్తంగా ఉండాలంటూ అధికారులు ప్రజలకు సూచనలు జారీ చేశారు జాతీయ మీడియా కథనాల ప్రకారం, ఆగ్రా లక్నో ఎక్స్‌ప్రెస్ వేపై పరుచుకున్న దట్టమైన పొగమంచు కారణంగా రోడ్డు ప్రమాదాలు సంభవించాయి. రోడ్డుపై నిలిచిపోయిన ఓ ట్రక్ పొగమంచు కారణంగా కానరాక పలు వాహనాలు ఢీకొన్నాయి. వాహనాల్లోని బాధితులను సమీపంలోని సైఫాయ్ మెడికల్ కాలేజీకి తరలించారు. "మాకేమీ కనిపించక పోవడంతో మా వాహనం మరో వెహికిల్‌ను ఢీకొట్టింది. ఆ తరువాత వెనకగా వస్తున్న మరో మూడు నాలుగు కార్లు మమ్మల్ని ఢీకొట్టాయి" అని బాధితుడు ఒకరు తెలిపారు. ఈ ఘటన కారణంగా కాసేపు రాకపోకలు అంతరాయం ఏర్పడింది. ఈస్టెన్ ఎక్స్‌ప్రెస్ వేపై కూడా పొగమంచు కారణంగా రోడ్డు ప్రమాదం సంభవించింది. రోడ్డు కానరాక ఓ ట్రక్ మరో ట్రక్‌ను ఢీకొట్టింది. ఈ క్రమంలో పానిపట్ నుంచి వస్తున్న మరో వాహనం ఈ ట్రక్కులను ఢీకొట్టడంతో బస్సులోని దాదాపు డజను ప్యాసెంజర్లకు గాయాలయ్యాయి. ఇక బులంద్‌షహర్‌కు సమీపంలో జాతీయ రహదారిపై వెళుతున్న ఓ ట్రక్కు డ్రైవర్‌కు దారి కనబడక ముందు బైక్‌పై వెళుతున్న ఓ వ్యక్తిని ఢీకొట్టడంతో అతడు కన్నుమూశాడు. బదోన్ జిల్లాలీలో కూడా పొగమంచు కారణంగా ఓ గుర్తు తెలియని వాహనం ముందున్న బైకర్‌ను బలంగా ఢీకొట్టడంతో కన్నుమూశాడు. ఇప్పటికే వాయుకాలుష్యంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న ఉత్తరాదిన పొగమంచు కారణంగా జరుగుతున్న వరుస రోడ్డు ప్రమాదాలు కలకలం రేపుతున్నాయి. ఇప్పటికే నేషనల్ క్యాపిటల్ రీజియన్‌లో (న్యూఢిల్లీ) దట్టమైన పొగ మంచు కారణంగా హెల్త్ ఎమర్జెన్సీని తలపించే పరిస్థితులు నెలకొన్నాయి. గొంతు నొప్పి, తలనొప్పి, ఊపిరి తీసుకోవడంలో ఇబ్బందులు తదితర సమస్యలతో ప్రజలు పెద్ద ఎత్తున ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు. దీంతో, విషపూరిత గాలి బారిన పడకుండా ఉండేందుకు ప్రజలు ఇళ్లల్లోనే ఉండాలని అధికారులు అభ్యర్థిస్తున్నారు. ఈ కాలుష్యం ప్రజారోగ్య సమస్యగా మారడంతో పాటు రోడ్లపై వాహనదారుల భద్రతను కూడా ప్రశ్నార్థం చేస్తున్న నేపథ్యంలో పోలీసులు, ఇతర పాలనాయంత్రాంగం తగు చర్యలు చేపడుతోంది.





**దిల్లీ కాలుష్యం ఎఫెక్ట్ – వర్చువల్‌గానే జడ్జీల వాదనలు**

దేశ రాజధాని దిల్లీలో రోజురోజుకు పెరుగుతున్న కాలుష్యం నేపథ్యంలో సుప్రీంకోర్టు భారత సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా కీలక సూచనలు చేశారు. దిల్లీలో వాయు కాలుష్యం పెరుగుతున్నందున వీలైతే జడ్జీలు వర్చువల్‌గా వాదనలు వినిపించాలని సూచించినట్లు వెల్లడించారు. మంగళవారం సుప్రీంకోర్టు బార్ అసోషియేషన్ అధ్యక్షుడు కపిల్ సిబల్ కాలుష్యం అంశాన్ని సీజేఐ దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయంలో తక్షణ చర్యలు అవసరమని తెలిపారు. జీఆర్‌పీఏ-4 పరిమితులను పరిగణనలోకి తీసుకొని దిల్లీలోని కోర్టులు పూర్తిగా వర్చువల్ విధానాన్ని అనుసరించాలని సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబల్, గోపాల్ శంకరనారాయణన్ సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా అభ్యర్థించారు. దీంతో ఏ కేసులైనా సరే లాయర్లు వర్చువల్ మోడ్‌లో పాల్గొని తమ వాదనలు వినిపించొచ్చని సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా సూచించారు.

**ఇంకా దేశ రాజధానిలాగా కొనసాగాలా?**

మరోవైపు దిల్లీ కాలుష్యం అంశంపై కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ స్పందిస్తూ కేంద్రంపై విమర్శలు చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో దిల్లీ దేశ రాజధానిగా కొనసాగాల్సి ఉందా అని ప్రశ్నించారు. 'ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరంగా దిల్లీ మారింది. ప్రమాదకర కాలుష్య కారకాలు నాలుగు రెట్లు పెరిగాయి. రెండో అత్యంత కాలుష్య నగరం బంగాల్ రాజధాని ఢాకాతో పోలిస్తే దిల్లీలో ప్రమాద స్థాయి 5 రెట్లు ఎక్కువగానే ఉంది. కేంద్రం మాత్రం దీని గురించి పట్టించుకోవట్లేదు. ఇలాంటి పరిణామాల మధ్య దిల్లీని ఇంకా దేశ రాజధానిగా కొనసాగించాలా?' అని ఎక్స్? వేదికగా ప్రశ్నించారు.

**కృత్రిమ వర్షమే మార్గం**

దిల్లీలో వాయు కాలుష్యాన్ని ఎదుర్కొనేందుకు కృత్రిమ వర్షం కురిపించేలా కేంద్రం చర్యలు తీసుకోవాలని దిల్లీ పర్యావరణ శాఖ మంత్రి గోపాల్ రాయ్ కోరారు. ఈమేరకు ఆయన కేంద్రానికి ఓ లేఖ రాసినట్లు మీడియాకు వెల్లడించారు. 'ఉత్తర భారతదేశాన్ని పొగమంచు కప్పేస్తుంది. దీనినుంచి విముక్తికి కృత్రిమ వర్షమే ఏకైక పరిష్కారం. ఇది మెడికల్ ఎమర్జెన్సీ. ప్రధాని మోదీ జోక్యం చేసుకోవడం నైతిక బాధ్యత. కాలుష్య నియంత్రణకు కేంద్రం చర్యలు తీసుకోవాలి. కృత్రిమ వర్షంపై కేంద్రానికి గత మూడు నెలలుగా లేఖలు రాస్తున్నాను. కానీ, వారు పట్టించుకోవడం లేదు. కృత్రిమ వర్షంపై కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి అత్యవసర సమావేశం ఏర్పాటుచేయాలి. చర్యలు తీసుకోలేకపోతే మంత్రి పదవికి రాజీనామా చేయాలి' అని రాయ్ పేర్కొన్నారు. దిల్లీలో వాయుకాలుష్యం క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మంగళవారం సగ టు గాలి నాణ్యతా సూచీ (%ూు×%) 494కు పడిపోయిం ది. చాలా ప్రాంతాల్లో ఇది 500 మార్క్‌ను దాటిందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. దీనివల్ల ఇప్పటికే పలు విమానాలు, రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

**ఢిల్లీ వాయు కాలుష్యం...**

**గురుగ్రాం కంపెనీల కీలక నిర్ణయం**

దేశ రాజధాని న్యూఢిల్లీలో కాలుష్యం నేపథ్యంలో గురుగ్రాంలో పలు కంపెనీలు తమ ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ ఇచ్చాయి. ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో వాయు నాణ్యతా సూచీ 500 మార్క్ దాటింది. ఈ క్రమంలో గురుగ్రాంలోని పలు ప్రైవేటు కంపెనీలు, కార్పోరేట్ సంస్థలు కీలక నిర్ణయం తీసుకున్నాయి. ఉద్యోగులు రేపటి నుంచి (బుధవారం) ఇంటి నుంచి పని చేసేలా ఆదేశాలు జారీ చేశాయి. తదుపరి ఆదేశాల వరకు వర్క్ ఫ్రమ్ హోం కొనసాగుతుందని పేర్కొన్నాయి. వాయు కాలుష్యం నేపథ్యంలో ఢిల్లీలో ఆంక్షలు... పరిమితులు విధించారు. దీంతో ఢిల్లీలోని కోర్టుల్లో న్యాయవాదులు వర్చువల్‌గా పాల్గొని వాదనలు వినిపించవచ్చని సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా సూచించారు. స్కూళ్లలో పదో తరగతి వరకు ఆన్ లైన్ క్లాస్‌లు నిర్వహించాలని నిర్ణయించారు. ప్రైవేటు, ప్రభుత్వ సంస్థలు 50 శాతం ఉద్యోగులకు ఇంటి నుంచి పని చేసే విధంగా చర్యలు చేపడితే బాగుంటుందని ప్రభుత్వం సూచించింది.

# 'మహా' సంగ్రామానికి అంతా రెడీ!

మహారాష్ట్ర శాసనసభ ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. రాష్ట్రంలో మొత్తం 288 అసెంబ్లీ స్థానాలకు బుధవారం పోలింగ్ జరగనుంది. ఓటింగ్ కోసం కేంద్ర ఎన్నికల సంఘం విస్తృతమైన ఏర్పాట్లు చేసింది. ఈవీఎంలు, వీవీప్యాట్లు తీసుకొని పోలింగ్ సిబ్బంది ఇప్పటికే తమకు కేటాయించిన కేంద్రాలకు తరలివెళ్లారు. ఇదే రోజు ఝార?ండ్‌లో 38 స్థానాలకు గాను రెండో విడత పోలింగ్ జరగనుంది. మహారాష్ట్రలో నవంబరు 20న ఒకే విడతలో పోలింగ్ జరగనుంది. 288 స్థానాలకుగాను మొత్తం 4,136 మంది అదృష్టం పోటీ చేస్తున్నారు. వీరిలో 2,086 మంది స్వతంత్ర అభ్యర్థులు ఉన్నారు. మహారాష్ట్రలో 9,63,69,410 మంది నమోదిత ఓటర్లు ఉన్నారు. అందుకే 1,00,186 పోలింగ్ బూత్‌లను కేంద్ర ఎన్నికల సంఘం ఏర్పాటు చేసింది. దాదాపు 6 లక్షల ప్రభుత్వ ఉద్యోగులు ఎన్నికల విధుల్లో పాల్గొంటున్నట్లు ఈసీ తెలిపింది. నవంబర్ 23న ఓట్ల లెక్కింపు జరగనుంది. మహారాష్ట్రలో బీజేపీ, అజిత్? పవార్?-ఎన్?సీపీ, ఏకనాథ్? శిందే నేతృత్వంలోని శివసేన కలిసి మహాయుతిగా ఏర్పడ్డాయి. దీనికి పోటీగా కాంగ్రెస్?, శివ సేన (యూబీటీ), ఎన్?సీపీ (శరద్ పవార్?) కలిసి మహావికాస్? అఘాడీగా ఏర్పడ్డాయి. వీటి మధ్యే ప్రధానంగా పోటీ జరగనుంది. అధికార కూటమి మహాయుతిలో భాగమైన బీజేపీ 149 స్థానాల్లో అభ్యర్థులను నిలిపింది. ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందే నేతృత్వంలోని శివసేన 81 మందిని బరిలోకి దింపింది. ఉపముఖ్యమంత్రి అజిత్ పవార్ ఆధ్వర్యంలోని ఎన్సీపీ 59 మంది అభ్యర్థులను పోటీకి నెలబెట్టింది.

ఇక విపక్ష కూటమి మహావికాస్ అఘాడీ (%వీూా%)లో కాంగ్రెస్, ఉద్ధవ్ ఠాక్రే శివసేన, శరద్ పవార్‌కు చెందిన ఎన్సీపీ ఉన్నాయి. కాంగ్రెస్ 101 మంది అభ్యర్థులను బరిలో నిలిపింది. శివసేన యూబీటీ 95 మందిని, ఎన్సీపీ శరద్ పవార్ పార్టీ 86 మందిని పోటీకి దించింది. సీట్ల సర్దుబాటులో ఏకాభిప్రాయం కుదరని కొన్ని స్థానాల్లో కూటమి పక్షాలు స్నేహపూర్వక పోటీ చేస్తున్నాయి. బీఎస్పీ 237 మంది అభ్యర్థులను నిలపగా, ఎంఐఎం కూడా తమకు పట్టుందని భావిస్తున్న 17 చోట్ల అభ్యర్థులను పోటీకి దింపింది.

ఝార?ండ్?లో రెండో విడత పోలింగ్?!

ఝార?ండ్‌లో రెండో విడత పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్?డీఏ, ఇండియా కూటమి హోరాహోరీకి సిద్ధమయ్యాయి. 2019లో పోగొట్టుకున్న అధికారాన్ని ఎలాగైనా దక్కించుకోవాలని బీజేపీ నేతృత్వంలోని ఎన్?డీఏ ప్రయత్నిస్తుండగా, మళ్లీ అధికారాన్ని నిలబెట్టుకోవాలని ఝార?ండ్ ముక్తి మోర్చా(జేఎంఎం)-కాంగ్రెస్ కూటమి చూస్తోంది. దీనితో పోటీ హోరాహోరీగా జరిగే అవకాశం ఉంది. ఝార?ండ్?లో మొత్తం 81 అసెంబ్లీ స్థానాలు ఉండగా, మొదటి దశలో 43 స్థానాలకు పోలింగ్ జరిగింది. రెండో దశలో మిగిలిన 38 స్థానాలకు పోలింగ్ జరగనుంది. నవంబర్? 23న ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

**ఫలితాలను తేల్చేది వారే!**

ఝార?ండ్?లో గిరిజన ప్రాంతాలు ఎక్కువగా ఉన్నాయి. ముఖ్యంగా బుధవారం జరగనున్న పోలింగ్?లో ఏకంగా 18 అసెంబ్లీ స్థానాల ఫలితాలను సంతాల్ గిరిజనులే తేల్చనున్నారు.

## టీటీడీ బోర్డు నిర్ణయాలను స్వాగతిస్తున్నాను

**ఢిల్లీ:** టీటీడీ పాలక మండలి పలు సంచలన నిర్ణయాలు తీసుకుంది. శ్రీవాణి ట్రస్టును రద్దు చేస్తూ ప్రకటన జారీ చేసింది. సామాన్య భక్తులకు రెండు, మూడు గంటల్లోనే దర్శనం కల్పించేలా మార్పులు చేసేందుకు చర్యలు చేపట్టింది. కంపార్ట్‌మెంట్లలో భక్తులు ఇబ్బందులు పడకుండా త్వరితగతిన స్వామివారి దర్శనం కల్పించేందుకు ప్రణాళికలు రూపొందించింది. టీటీడీలో పనిచేస్తున్న అన్యమత ఉద్యోగులను వీఆర్‌ఎస్ లేదా ప్రభుత్వ శాఖల్లోకి బదిలీ చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు టీటీడీ ఛైర్మన్ బి.ఆర్.నాయుడు ప్రకటన జారీ చేశారు. టీటీడీ బోర్డు నిర్ణయాలపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు.

**టీటీడీ బోర్డు నిర్ణయాలను స్వాగతిస్తున్నాను.. కిషన్‌రెడ్డి**

"టీటీడీ బోర్డు నిర్ణయాలను స్వాగతిస్తున్నాను. సంస్కరణలు ఆహ్వానించదగ్గ పరిణామం. అన్యమత ఉద్యోగులను టీటీడీలో పనిచేయనీయకుండా ఇతర విభాగాలకు బదిలీ చేయడం మంచి నిర్ణయం. ఇతర ఆలయాల్లో కూడా ఇదే మాదిరిగా వ్యవహరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నా" అని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

**టీటీడీ బోర్డు నిర్ణయాలివే..**


తిరుమల డంపింగ్ యార్డులోని చెత్తను మూడు నెలల్లో క్లియర్ చేయాలని టీటీడీ నిర్ణయించింది. శ్రీనివాససేతు పేరుని గరుడ వారధిగా మార్పు చేస్తున్నట్లు ప్రకటించింది. అలిపిరిలో దేవలోక్‌కు కేటాయించిన 20 ఎకరాల భూమిని టీటీడీకి అప్పగించే విధంగా ప్రభుత్వానికి లేఖ రాయాలని బి.ఆర్. నాయుడు నిర్ణయించారు. అలాగే తిరుమల పరిసర ప్రాంతాల్లో రాజకీయాలు మాట్లాడటంపై నిషేదం విధించారు. ఈ నిబంధనలు అతిక్రమిస్తే కేసులు పెడుతామని ఆయన హెచ్చరించారు. స్థానికులకు ప్రతి నెలా మొదటి మంగళవారం శ్రీవారి దర్శనం కల్పించేలా టీటీడీ సంచలన నిర్ణయం తీసుకుంది. శ్రీవాణి ట్రస్టును రద్దు చేస్తూ టికెట్ల విక్రయం ద్వారా వచ్చే సొమ్మును టీటీడీ అకౌంట్‌లోనే జమ అయ్యేలా నిర్ణయం తీసుకుంది. స్వామివారికి చెందిన నగదును ప్రైవేట్ బ్యాంకు డిపాజిట్లు నుంచి ప్రభుత్వ బ్యాంకుల్లో జమ చేసేలా టీటీడీ పాలకమండలి నిర్ణయం తీసుకుంది. అన్నదానంలో నూతనంగా మరో ఐటమ్‌ని భక్తులకు వడ్డించాలని టీటీడీ బోర్డు నిర్ణయించింది. శ్రీవారి ప్రసాదాల్లో నాణ్యమైన నెయ్యి వినియోగించేందుకు కమిటీ ఏర్పాటు చేయాలని తీర్మానించింది. టీటీడీ ఉద్యోగులకు ఇస్తున్న బ్రహ్మోత్సవ బహుమానాన్ని రూ.14 వేల నుంచి రూ.15,400లకు పెంచుతూ ఆదేశాలు జారీ చేసింది. వైసీపీ హయాంలో శారద పీఠానికి కేటాయించిన భూములు రద్దు చేస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. అలాగే ఆ స్థలంలో పీఠం నిర్మించిన బిల్డింగ్‌ని కూల్చివేయాలని నిర్ణయం తీసుకుంది. టూరిజం శాఖకు కేటాయిస్తున్న 4 వేల ఎస్‌ఈడీ టిక్కెట్లు రద్దు చేస్తూ టీటీడీ ఛైర్మన్ బి.ఆర్.నాయుడు సంచలన నిర్ణయాలు తీసుకున్నారు.

## బంగాళాఖాతంలో మరో అల్పపీడనం



బంగాళాఖాతంలో అల్పపీడనాల సీజన్ జోరుగా సాగుతోంది. ఇప్పటికే పలు అల్పపీడనాలు ఏర్పడి దక్షిణాది రాష్ట్రాలకు మంచి వర్షాలనిచ్చాయి. తాజాగా, బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడనుందని ఏపీ విపత్తుల నిర్వహణ శాఖ (ఏపీఎస్డీఎంఏ) వెల్లడించింది. ఈ నెల 21 నాటికి దక్షిణ అండమాన్ సముద్రాన్ని ఆనుకుని పరిసర ప్రాంతాల్లో ఆవర్తనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. ఇది పశ్చిమ వాయవ్య దిశగా పయనిస్తూ ఈ నెల 23 నాటికి ఆగ్నేయ బంగాళాఖాతంలో ప్రవేశించి అల్పపీడనంగా బలపడుతుందని ఏపీఎస్డీఎంఏ వివరించింది. అంతేకాకుండా, ఆ తర్వాత 48 గంటల్లో నైరుతి బంగాళాఖాతంలో వాయుగుండంగా మారే అవకాశం ఉందని వెల్లడించింది. దీని ప్రభావం ఏపీపై ఉంటుందని... నవంబరు 27, 28 తేదీల్లో రాష్ట్రంలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని, రైతులు ఇప్పటి నుంచే వ్యవసాయ పనులకు సంబంధించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఏపీఎస్డీఎంఏ సూచించింది.

## ఈ ఎన్నికల్లో సంతాల్ గిరిజనులే కీలకం



ఝార్ఖండ్‌లో తొలి విడత పోలింగ్ పూర్తి కావడం వల్ల రెండో విడతపై ఇప్పుడు అందరి దృష్టి కేంద్రీకృతమైంది. ఈ నెల 20వ తేదీన రాష్ట్రంలోని మిగిలిన 38 స్థానాల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఇందులో గిరిజన ప్రాంతాలు అధికంగా ఉండటం వల్ల ఝార?ండ్ ముక్తి మోర్చాకు (జేఎంఎం) అత్యంత కీలకం కానుంది. ఇక్కడి ఫలితాలే వచ్చే ఐదేళ్లలో రాష్ట్రాన్ని ఎవరు పాలించేదీ తేల్చనున్నాయి. ఈ ప్రాంతంలోని మొత్తం 38 సీట్లలో 18 సీట్లలో ఫలితాలను సంతాల్ గిరిజనులే తేలుస్తారు. జేఎంఎంకు ఈ ప్రాంతం కంచుకోట కావడమే కాకుండా ఈసారి రక్త సంబంధీకుల మధ్య పోటీ నెలకొనడం ఆసక్తికరంగా మారింది.

**కుటుంబాల పోటీ**

ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ బర్హైట్ నుంచి బరిలో నిలిచారు. గత ఎన్నికల్లో ఆయన పోటీ చేసిన మరో నియోజకవర్గం దుంకా నుంచి ఈసారి ఆయన సోదరుడు బసంత్ సోరెన్ పోటీ చేస్తున్నారు. హేమంత్ గతంలో దుంకాను వదులుకోవడం వల్ల బసంత్ ఉప ఎన్నికల్లో గెలిచారు. జమాలో హేమంత్ వదిన సీతా సోరెన్ బీజేపీ తరఫున పోటీ చేస్తున్నారు. ఆమె ఇటీవలే జేఎంఎం నుంచి బీజేపీలోకి మారారు. గాండేయ్‌లో హేమంత్ సతీమణి కల్పనా సోరెన్ పోటీ చేస్తున్నారు. ఇక్కడ గిరిజనులు, ముస్లింలు కలిపి 40శాతందాకా ఉన్నారు. ఇదే కల్పన బలం.

**సంతాల్ పరగణ**

సంతాల్ పరగణ నుంచి ఝార?ండ్‌కు ముగ్గురు ముఖ్యమంత్రులు అయ్యారు. ఆరుగురు మంత్రులుగా పని చేశారు. ఈ ప్రాంతంలో గిరిజన సెంటిమెంటును జేఎంఎం ప్రస్తావిస్తోంది. బంగ్లాదేశీల వలసలను బీజేపీ ప్రచారాస్త్రంగా మలుచుకుని ప్రచారాలు చేసింది. గత ఎన్నికల్లో సంతాల్‌ల ప్రాబల్యమున్న 18 సీట్లలో జేఎంఎం 9, కాంగ్రెస్ 5 సీట్లు గెలుచుకున్నాయి. బీజేపీ నాలుగు సీట్లే దక్కించుకుంది. 81 అసెంబ్లీ స్థానాలు ఉన్న ఝార?ండ్?లో రెండు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. నవంబర్? 13న 43 స్థానాలకు పోలింగ్ జరగగా, 20న మిగతా నియోజక వర్గాల్లో ఎన్నికలు జరగనున్నాయి. నవంబర్? 23న ఓట్స్ కౌంటింగ్ జరగనుంది. ఇక ఈ ఎన్నికల్లో ఎన్?డీఏ, ఇండియా కూటమి మధ్య ద్విముఖ పోరు జరగనుంది. 2019లో పోగొట్టుకున్న అధికారాన్ని ఎలాగైనా దక్కించుకోవాలని బీజేపీ నేతృత్వంలోని ఎన్?డీఏ ప్రయత్నిస్తోంది. మళ్లీ అధికారాన్ని నిలబెట్టుకోవాలని ఝార?ండ్ ముక్తి మోర్చా(జేఎంఎం)- కాంగ్రెస్ కూటమి హోరాహోరీగా పోరాడేందుకు సిద్ధమైంది.

# అభివృద్ధి పనులను అడ్డుకుంటే ఊరుకునేది లేదు

-మొదటిపేజీ తరువాయి

అండ్ సైన్స్ కళాశాల మైదానంలో జరిగిన ప్రజా పాలన – ప్రజా విజయోత్సవ బహిరంగ సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. కుట్రలు, కిరాయి రౌడీలతో అభివృద్ధి పనులను అడ్డుకుంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. దుర్బుద్ధితో అభివృద్ధి పనులను అడ్డుకుంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. గ్యాస్ సిలిండర్ ధరను ప్రధాని మోదీ రూ.1200కు చేర్చారని గుర్తు చేశారు. రాష్ట్రంలో మాత్రం రూ.500కే గ్యాస్ సిలిండర్? ఇస్తున్నామని చెప్పారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడైనా రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇచ్చారానని ప్రశ్నించారు.

**ఆడబిడ్డలను కోటీశ్వరులుగా మార్చడమే తమ కర్తవ్యం**

"ఆడబిడ్డలను కోటీశ్వరులుగా మార్చేందుకు ఈ ప్రభుత్వం కంకణం కట్టుకుంది. ఇందిరమ్మ రాజ్యం రావాలని ప్రజలంతా కోరుకుని దీవించారు. మమ్మల్ని దీవించి పదవులు ఇచ్చిన మిమ్మల్ని ఆదుకోవాల్సిన బాధ్యత మాపై ఉంది. గత ప్రభుత్వంలో కొన్నేళ్లపాటు మహిళా మంత్రి కూడా ఉండలేదు. ఇందిరమ్మరాజ్యంలో మాత్రం ఇద్దరు మహిళా మంత్రులు ఉన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మార్చేందుకు కార్యాచరణ చేపట్టాం. కాళోజీ కళాక్షేత్రాన్ని పూర్తి చేసేందుకు గత ప్రభుత్వానికి పదేళ్లపాటు మనసొప్పలేదు. తెలంగాణ భావజాలాన్ని వ్యాప్తం చేయటంలో కాళోజీ పాత్ర ఎంతో ఉంది. ఎంతో పట్టుదలతో కాళోజీ కళాక్షేత్రాన్ని పూర్తి చేశాం. వరంగల్ జిల్లా మంత్రి, ఇన్ఛార్జి మంత్రి పట్టుబట్టి అభివృద్ధి పనులు సాధించుకున్నారు." అని సీఎం రేవంత్? రెడ్డి తెలిపారు.

**రూ.2 లక్షలలోపు రుణమాఫీని మాఫీ చేస్తాం**

మహిళలపై సిలిండర్, విద్యుత్ ఛార్జీలు, ఆర్టీసీ బస్సు ఛార్జీల ఆర్థిక భారం తగ్గించామని సీఎం రేవంత్? రెడ్డి తెలిపారు. ఇప్పుడు మిగులుతున్న డబ్బులను పిల్లల చదువులకు ఖర్చు చేసుకుంటున్నారని హర్షించారు. మాట ఇచ్చిన ప్రకారం ఆగస్టు 15లోపు రూ.2 లక్షల లోపు రుణమాఫీ చేశామని గుర్తు చేశారు. వరంగల్? గడ్డ నుంచే మరోసారి మాట ఇస్తున్నామని.. రూ.2 లక్షలలోపు రుణమాఫీ రైతులందరికీ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. సాంకేతిక కారణాల వల్ల కొందరికి రుణమాఫీ వర్తించలేదన్నారు. సమస్య పరిష్కరించి అందరికీ రుణమాఫీ పూర్తి చేస్తామని తెలిపారు. కేసీఆర్ మాట ఇచ్చి పదేళ్లలో కూడా రుణమాఫీ పూర్తి చేయలేకపోయారని ఎద్దేవా చేశారు. ఈ ప్రభుత్వం మాత్రం ఆర్నెల్లలోనే



రుణమాఫీకి రూ.18 వేల కోట్లు కేటాయించిందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. "రాహుల్ గాంధీని చూసి కేసీఆర్‌బుద్ధి తెచ్చుకోవాలి. ఒక్కసారి ఓడిస్తే.. మళ్లీ ప్రజల మొహం చూడవా అధికారం ఇస్తే దోచుకోవటం.. ఓడిస్తే ఫామ్‌హౌజ్‌లో దాచుకోవటం. ప్రజల మీద ప్రేమ ఉంటే ఎందుకు ప్రజల మధ్యకు రావటం లేదు. నిజంగా ప్రజలు కష్టాల్లో ఉంటే వాళ్ల మధ్యకు వచ్చి ఎందుకు అడగటం లేదు. మూడుసార్లు అధికారం దక్కపోయినా.. రాహుల్ గాంధీ ప్రజల మధ్యే ఉన్నారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి ప్రజల కోసం సూచనలు ఎందుకు చేయట్లేదు.

**తెలంగాణను అవమానించిన మోదీకి ఊడిగం చేస్తున్నారు**

తెలంగాణను అవమానించిన ప్రధాని నరేంద్రమోదీకి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఊడిగం చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. హన్మకొండ ఆర్ట్స్ కాలేజీ మైదానంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన విజయోత్సవ సభలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కిషన్ రెడ్డిని సికింద్రాబాద్ ప్రజలు రెండుసార్లు గెలిపిస్తే వారిని ఎందుకు పట్టించుకోవడం లేదని నిలదీశారు. గుజరాత్‌లో సబర్మతి సుందరీకరణను సమర్థించిన బీజేపీ నేతలు మూసీ సుందరీకరణను ఎందుకు వ్యతిరేకిస్తున్నారో చెప్పాలన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల కాలంలో తెలంగాణ ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసిందని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ఆరోపించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను తాము చక్కదిద్దుతున్నామన్నారు. మహిళలకు రూ.1 లక్ష మేర వడ్డీ లేని రుణాలు ఇస్తామన్నారు. వారిని లక్షాధికారులుగా చేయడమే తమ లక్ష్యమన్నారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా మార్చే కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. తెలంగాణ ప్రజలు పది నెలల కాలంలో ఎంతో కోల్పోయారని చెబుతున్నారని, కానీ వారు కోల్పోయిందేమీ లేదన్నారు. పైగా కోల్పోయిన స్వేచ్ఛ, స్వాతంత్రాలు దొరికాయన్నారు. కేసీఆర్ ఇంట్లో మాత్రం నలుగురు వ్యక్తులు ఉద్యోగం కోల్పోయారని చురక అంటించారు. రుణమాఫీ చేస్తానని మాట ఇచ్చి పదేళ్లలో కూడా చేయలేకపోయాడని కేసీఆర్‌పై రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ తాము పది నెలల కాలంలోనే రూ.18 వేల కోట్లు మాఫీ చేశామన్నారు. కేసీఆర్ బయటకు ఎందుకు రావడం లేదు... ఒక్కసారి ఓడిస్తే ప్రజల మొహం చూడరా? అని ప్రశ్నించారు. ప్రజల మీద ప్రేమ ఉంటే వారి మధ్యకు ఎందుకు రావడం లేదో చెప్పాలన్నారు. రాహుల్ గాంధీని చూసి కేసీఆర్ బుద్ధి తెచ్చుకోవాలన్నారు. వరంగల్‌ను అభివృద్ధి చేస్తే సగం తెలంగాణ అభివృద్ధిలోకి వచ్చినట్లే అన్నారు. ఉత్తర తెలంగాణకే తలమానికంగా వరంగల్‌ను తీర్చిదిద్దుతామన్నారు. గత ప్రభుత్వం చేయలేని పనులను కిరాయి రౌడీలతో అడ్డుకుంటోందని ఆరోపించారు. ఆడబిడ్డలను కోటీశ్వరులుగా చేయాలని తమ ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు. పది నెలల కాలంలో తాము 50 వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. ఇందిరమ్మ రాజ్యం రావాలని తెలంగాణ ప్రజలంతా కోరుకున్నారన్నారు. తమను దీవించి పదవులు ఇచ్చిన ప్రజలకు అండగా ఉండాల్సిన బాధ్యత తమదే అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కొన్నేళ్లపాటు మహిళా మంత్రి కూడా లేని పరిస్థితి ఉందని గుర్తు చేశారు. కాళోజీ కళాక్షేత్రాన్ని పూర్తి చేసేందుకు గత పదేళ్లు మనసొప్పలేదని విమర్శించారు. తెలంగాణ భావజాలాన్ని వ్యాప్తి చేయడంలో కాళోజీ పాత్ర ఎంతో ఉందని కొనియాడారు. తాము పట్టుదలతో కాళోజీ క్షేత్రాన్ని పూర్తి చేశామన్నారు.

**కాళోజీ కళాక్షేత్రాన్ని ప్రారంభించిన సీఎం**

అంతకుముందు హనుమకొండలో కాళోజీ కళాక్షేత్రాన్ని సీఎం రేవంత్? రెడ్డి ప్రారంభించారు. కాళోజీ కళాక్షేత్రంలో ఫొటో ప్రదర్శనను సీఎంతో పాటు డిప్యూటీ సీఎం, మంత్రులు తిలకించారు. కాళోజీ జీవిత విశేషాలు తెలిపేలా కళాక్షేత్రంలో ఫొటో గ్యాలరీని ఏర్పాటు చేశారు. అనంతరం పలు అభివృద్ధి పనులకు సీఎం ప్రారంభించారు. అంతకు ముందు హైదరాబాద్? నుంచి హెలికాప్టర్?లో హనుమకొండకు చేరుకున్న సీఎం రేవంత్? రెడ్డికి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్? రెడ్డి, సీతక్క ఘనస్వాగతం పలికారు. కాళోజీ కళాక్షేత్రాన్ని ప్రారంభించిన అనంతరం, హనుమకొండలో ప్రజా పాలన – ప్రజా విజయోత్సవ సభలో పాల్గొన్నారు. ఈ సభలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, అధికారులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ జీవో రద్దు

-మొదటిపేజీ తరువాయి

దాఖలయ్యాయి. ప్రభుత్వం తీసుకొచ్చిన సెక్షన్ 10ఏ సవరణ ద్వారా పలు విభాగాల్లో కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించారని పిటీషనర్ల తరపు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. ఇది నిబంధనలకు విరుద్ధమన్నారు. సుప్రీంకోర్టు తీర్పులు సైతం ఇదే విషయాలను వెల్లడిస్తున్నాయని వాదించారు. ఎంతో మంది విద్యార్థులు పీహెచ్‌డీలు చేసి నోటిఫికేషన్ల కోసం ఎదురు చూస్తున్నారని.. కానీ గత 20ఏళ్లుగా లెక్చరర్ల భర్తీకి నోటిఫికేషన్లు వెలువడలేదని తెలిపారు.

**ప్రతిభ ఉన్నవాళ్లకు ఉద్యోగం దక్కలేదు**

కానీ ప్రభుత్వం 2016 ఫిబ్రవరి 26న జీఓ 16 ద్వారా తీసుకొచ్చిన సెక్షన్ 10ఏ ద్వారా పలు విభాగాల్లో కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించిందని వాదించారు. కాంట్రాక్టు ఉద్యోగులను సైతం నిబంధనలకు విరుద్ధంగా తీసుకున్నారని.. ప్రతిభ ఉన్న వాళ్లకు కాకుండా పైరవీల ద్వారా వచ్చిన వాళ్లు కాంట్రాక్టు ఉద్యోగులుగా చేరారన్నారు. అలాంటి వారిని ఇప్పుడు జీఓల ద్వారా క్రమబద్ధీకరించడం వల్ల ప్రతిభ ఉన్న వాళ్లకు అవకాశం దక్కడం లేదన్నారు. క్రమబద్ధీకరణను కొట్టివేసి.. నోటిఫికేషన్ల ద్వారా నియామకాలు చేపట్టేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోర్టును కోరారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయొద్దని సుప్రీంకోర్టు 2006లోనే తీర్పు వెలువరించిందని.. అయినా ప్రభుత్వం సెక్షన్ 10ఏను తీసుకురావడం ఆర్టికల్ 14,16, 21 ప్రకారం విరుద్ధమని పిటీషనర్ల తరపు న్యాయవాదులు వాదించారు.

**2009 నుంచి విధుల్లో ఉన్నారు.. ఇప్పుడు తొలగిస్తే**

రాష్ట్ర పునర్విభజన చట్టంలోని సెక్షన్ 101 ప్రకారం పాలనలో సౌలభ్యాల కోసం సవరణ తీసుకొచ్చే అధికారం ప్రభుత్వానికి ఉందని అడ్వకేట్ జనరల్ వాదించారు. గతేడాది ఏప్రిల్ 30న 5,544మంది కాంట్రాక్టు ఉద్యోగులను వయసు, తదితర నిబంధనల ప్రకారం క్రమబద్ధీకరించినట్లు కోర్టుకు తెలిపారు.



2009 నుంచి కాంట్రాక్టు ఉద్యోగులుగా పనిచేస్తున్న వాళ్ల పనితీరు, ఇతర అంశాలను పరిగణలోకి తీసుకొని క్రమబద్ధీకరించారని తెలిపారు.

ఈ దశలో వాళ్లను ఉద్యోగం నుంచి తొలగిస్తే ఎన్నో ఇబ్బందులు పడే అవకాశం ఉంటుందని క్రమబద్ధీకరణ అయిన ఉద్యోగుల తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఇరువైపుల వాదనలు విన్న హైకోర్టు క్రమబద్ధీకరణ అయిన ఉద్యోగులు 2009 నుంచి విధులు నిర్వహిస్తున్నారంది. దాదాపు 15ఏళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న వాళ్లను ఇప్పుడు విధుల నుంచి తొలగించడం సరికాదంది. సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం ఈ తీర్పును ఇస్తున్నట్లు పేర్కొంది.

**ఇక మీదట నియామకాలు చేపట్టవద్దు**

కాంట్రాక్టు ఉద్యోగులను ఇష్టారీతిన తీసుకొని.. ఆ తర్వాత వాళ్లను క్రమబద్ధీకరించే విధానాన్ని వ్యతిరేకిస్తున్నట్లు కోర్టు తెలిపింది. కానీ ఇప్పటికే క్రమబద్ధీకరించిన కాంట్రాక్టు ఉద్యోగులను దృష్టిలో ఉంచుకొని వాళ్లను తొలగించొద్దని పేర్కొంది. ఇక మీదట చేపట్టే నియామకాల విషయంలో నోటిఫికేషన్లు వెలువరించి ఉద్యోగాలు భర్తీ చేయాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.


**మొత్తం 5,544 మంది కాంట్రాక్టు ఉద్యోగులు**

రాష్ట్రంలోని మొత్తం 40 విభాగాల్లో ఉన్న 5,544 కాంట్రాక్టు ఉద్యోగులను గత ప్రభుత్వం క్రమబద్ధీకరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో 2,909 మంది జూనియర్ లెక్చరర్లు, 184 మంది జూనియర్ లెక్చరర్లు(ఒకేషనల్), 390 మంది పాలిటెక్నిక్, 270 మంది డిగ్రీ లెక్చరర్లు, సాంకేతిక విద్యాశాఖలో 131 మంది అటెండర్లు, వైద్య ఆరోగ్యశాఖలోని 837 మంది వైద్య సహాయకులు, 179 మంది ల్యాబ్ టెక్నీషియన్లు, 158 మంది ఫార్మాసిస్టులు, 230 మంది సహాయ శిక్షణ అధికారులు ఉన్నారు.

# ప్రజా విజయోత్సవాలతో కాంగ్రెస్‌కు మైలేజ్?

-మొదటిపేజీ తరువాయి

అనుకుంటున్నారట సీఎం రేవంత్ రెడ్డి. మరీ ముఖ్యంగా ప్రతిపక్షాలతో పోలిస్తే జనానికి చేరువవ్వడంలో వెనుకబడిపోయామని ఫీల్ అవుతున్నారని తెలుస్తోంది. ప్రభుత్వ పరంగా ఎంతో చేస్తున్నా అది వెళ్ళాల్సినంత ఎక్కువగా ప్రజల్లోకి వెళ్ళడం లేదన్న భావనలో ఉన్నారట. ఆరు గ్యారెంటీల్లో ఇప్పటికే కొన్ని అమలు చేస్తున్నా..ప్రతిపక్షాలు మాత్రం తప్పుడు ప్రచారం చేస్తూ జనాన్ని తప్పుదోవ పట్టిస్తున్నాయని భావిస్తోందట తెలంగాణ ప్రభుత్వం.మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 10 లక్షల ఆరోగ్య శ్రీ, వరి పంటకు 500రూపాయల బోనస్ వంటి హామీలన్నీ ఇప్పటికే అమలవుతున్నాయని చెప్తోంది కాంగ్రెస్. ఇక మహిళా సంఘాలకు దాదాపు 20 వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను ఇచ్చామంటున్నారు. విద్యా వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేయడంతో పాటు ప్రతి నియోజకవర్గానికి ఓ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను ప్రారంభిస్తున్నారట. ఈ ఏడాది కాలంలో దాదాపు 50 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని చెప్పుకుంటున్నారు. కానీ ఇవేవీ ప్రజల్లోకి వెళ్లడం లేదని అనుకుంటున్నారట సీఎం రేవంత్ రెడ్డి.ఇక ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం 2 లక్షలలోపు రైతు రుణాలను మాఫీ చేశామంటోంది కాంగ్రెస్ ప్రభుత్వం. కానీ ఇంకా చాలా మందికి రైతు రుణమాఫీ కావాల్సి ఉందని ప్రతిపక్షాలు అంటున్నాయి. 80శాతం మంది రైతులకు రుణమాఫీ అయిందని.. మెజార్టీ రైతులకు రుణమాఫీ జరిగినా..అనుకున్నంత మైలేజ్ రాలేదన్న భావనలో ఉందట ప్రభుత్వం. ఇక త్వరలో ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభిస్తారట. మొదటి విడతలో ప్రతి నియోజకవర్గానికి 3వేల 500 ఇళ్ల చొప్పున మంజూరు చేసేందుకు నిర్ణయం




తీసుకోగా.. ఇందిరమ్మ ఇంటి లబ్దిదారుడికి 5 లక్షల రూపాయలను చెల్లించేందుకు నిధులను కూడా సిద్ధం చేస్తున్నారట. రైతు భరోసా విధివిధానాలపై క్యాబినెట్ సబ్ కమిటీ రిపోర్ట్ ఇవ్వగానే ఎకరాకు ఏడాదికి 15 వేల చొప్పున రైతు భరోసా ఇస్తామంటున్నారు. ఇక మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు నెలకు 2500 రూపాయల ఇచ్చేందుకు కూడా గైడ్ లైన్స్ రెడీ అవుతున్నాయట. కానీ ఈ విషయాలన్నీ ప్రజల్లోకి వెళ్లడం లేదని అనుకుంటున్నారట సీఎం రేవంత్ రెడ్డి.ఈ క్రమంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా 26 రోజుల పాటు పెద్దఎత్తున విజయోత్సవాలు జరపాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించినట్లు తెలుస్తోంది. ప్రజా విజయోత్సవాల్లో ఏడాది పాలనలో అమలు చేసిన పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు రానున్న రోజుల్లో చేపట్టబోయే కార్యక్రమాలపై ప్రచారం చేయాలని భావిస్తున్నారు.

## పడిపోతున్న ఉష్ణోగ్రతలు



-మొదటిపేజీ తరువాయి

క్రమంగా తగ్గుముఖం పట్టాయని వివరించారు. ముఖ్యంగా ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్, మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో అధికంగా చలి తీవ్రత ఉందని రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పడిపోయే అవకాశముందని తెలిపారు. దక్షిణ తెలంగాణ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు సాధారణంగానే ఉన్నాయి. ఆదిలాబాద్‌లో 12.7 కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయయి. రాబోయే రోజుల్లో ఇంకా ఉష్ణోగ్రతలు తగ్గే అవకాశముంది. రాబోయే 5 రోజుల పాటు ఉష్ణోగ్రతలు స్వల్పంగా తగ్గే సూచనలు కనిపిస్తున్నాయి. ఆదిలాబాద్, మెదక్, పటాన్‌చెరు ప్రాంతాల్లో సాధారణ కంటే ఉష్ణోగ్రతలు పడిపోయే అవకాశం ఉంది – ధర్మరాజు, హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారి

ఈశాన్య రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించడం వల్ల నవంబరు నుంచి చలి తీవ్రత ఎక్కువుందని వాతావరణ శాఖ అధికారి ధర్మరాజు తెలిపారు. ఈ కారణంగానే ఈ నెల నుంచి మంచు కురుస్తున్నట్లు ఆయన వివరించారు. తూర్పు, ఈశాన్య ఈదురు గాలుల ప్రభావం కూడా రాష్ట్రంపై అధికంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ గాలిలో తేమ అధిక శాతం ఉంటున్న కారణంగా అవి ఉత్తర తెలంగాణలోకి ప్రవేశించగానే పొగ మంచు పడటం మొదలవుతుందని వివరించారు. ఈ పవనాలు దక్షిణ భారతం నుంచి మధ్య, ఉత్తర భారతం వైపుగా సాగుతాయని చెప్పారు. పిల్లలు వృద్ధులు జాగ్రత్త వహించాలి : శీతాకాలంలో చలి తీవ్రత ఉదయం 4.30గంటల నుంచి ఎక్కువగా ఉంటుందన్న ఆయన దట్టమైన పొగ మంచు కురుస్తూ ఉంటుందని తెలిపారు. సూర్యరశ్మి పెరుగుతున్న సమయంలో మంచు పోతుందన్నారు. శీతాకాలంలో చిన్న పిల్లలు, వృద్ధులు వేడి పానీయాలు తీసుకోవాలని సూచించారు. ముదురు రంగు దుస్తులు ధరించాలన్నారు.

## దేశంలోనే తొలి మిథనాల్ తయారీ ప్లాంట్

సింగరేణి మరో కొత్త వ్యాపార సంస్థను సిద్ధం చేస్తోంది. దేశంలోనే తొలిసారి ఈ సంస్థకు చెందిన థర్మల్ విద్యుత్ కేంద్రం ద్వారా గాలిలోకి వెలువడే కార్బన్ డయాక్సైడ్ నుంచి మిథనాల్ తయారీ ప్లాంట్‌ను ప్రయోగాత్మకంగా నిర్మిస్తోంది. కోల్ ఇండియా ప్రైవేటు సంస్థలతో కలిసి చేసిన ప్రయోగం సఫలమైతే భారీ



మిథనాల్ యూనిట్ స్థాపించాలని ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. తెలంగాణలోని మంచిర్యాల జిల్లా పెగడపల్లిలో గల సింగరేణి థర్మల్ విద్యుత్కేంద్రం పక్కనే ఈ ప్లాంటును నిర్మిస్తోంది. థర్మల్ విద్యుత్కేంద్రంలో బొగ్గును మండించగా వెలువడే వాయువు నుంచి రోజుకు 500 కేజీల కార్బన్ డైయాక్సైడ్ ను సేకరించి, హైడ్రోజన్ తో కలిపి చివరిగా మిథనాల్ ద్రవాన్ని పొందేలా ప్లాంటును ఏర్పాటు చేస్తోంది. సింగరేణి థర్మల్ విద్యుత్కేంద్రంలో బొగ్గు మండించగా వాటి ఉద్గారాలను వాతావరణంలో కలవకుండా నివారించడానికి ఇ. ఎస్. పి. (ఎలక్ట్రో స్టాటిక్ ప్రెసిపిటేటర్స్) ను నెలకొల్పింది. థర్మల్ ప్లాంట్ చిమ్నీకి అనుబంధంగా ప్లాంట్ నిర్మాణం జరుగుతోంది. సింగరేణి నిర్మాణ సారథ్యంలో కోల్ ఇండియా అనుబంధ యూనియన్ అయిన సీఎం పీడీఐఎల్ ఆర్థిక సహకారంతో నిర్మాణం చేపట్టారు. నిర్మాణ బాధ్యత, ప్లాంట్ నిర్వహణను బెంగుళూరుకు చెందిన జవహర్ లాల్ సెంటర్ ఫర్ అడ్వాన్సుడు సైంటిఫిక్ రీసెర్చ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు అప్పగించింది. దీని నిర్మాణం వచ్చే నెల 31 నాటికి పూర్తికానుంది. త్వరలో ఇది లాంఛనంగా ప్రారంభం కానుంది.

**వివిధ సంస్థలకు విక్రయం:**

మిథనాల్ ను ఎరువుల తయారీలో, అక్రిలిక్ ప్లాస్టిక్ , సింథటిక్, ఫైబర్ వస్త్రాలు, ప్లైవుడ్, పెయింట్ల తయారీలో విస్తృతంగా వినియోగిస్తారు. మిథనాల్ ను వివిధ పరిశ్రమలకు అమ్ముకునే అవకాశం ఉందని సీఎండీ బలరాం ఈ సందర్భంగా చెప్పారు. దేశీయ అవసరాల కోసం వినియోగిస్తున్న 120 మిలియన్ టన్నుల మిథనాల్ లో దాదాపు 80 మిలియన్ టన్నులను ఇతర దేశాల నుంచి ప్రస్తుతం దిగుమతి చేసుకుంటున్నామన్నారు. దేశీయంగా ఈ ప్రాజెక్టు విజయవంతమైతే సంస్థకే కాకుండా దేశానికి సైతం ఆర్థికంగా లబ్ధి చేకూరే అవకాశాలను వివరించారు.

## అధికారులు తప్పు చేసినట్లు తేలితే కఠిన చర్యలు



-మొదటిపేజీ తరువాయి

తెలిపారు. పెద్ద చెరువు అలుగులు, తూములు మూసేయడం వల్ల ఎఫ్‌డీఎల్ పెరిగిందని బాధితులు ఫిర్యాదు చేశారు. దీనిపై ప్రత్యేకమైన టెక్నికల్ బృందంతో సర్వే చేయిస్తామన్నారు. సర్వే రిపోర్ట్? ఆధారంగా ప్రభుత్వంతో చర్చించి 3 నెలల్లో ఫలితాలతో మళ్లీ వస్తామన్నారు. రోడ్లు, పార్కులు ఆక్రమణకు గురైనట్లు కంప్లైంట్?లు : "పద్మావతి లేఅవుట్?నకు సంబంధించి కొన్ని ఫిర్యాదులు వచ్చాయి. మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆక్రమణలకు పాల్పడినట్లుగా కొందరు మా దృష్టికి తీసుకొచ్చారు. రోడ్లు, పార్కులు కబ్జాకు గురైనట్లు కంప్లైంట్?లు వచ్చాయి. విచారణ చేసి అవి నిజం అని తేలితే హైడ్రా చర్యలు తీసుకుంటుంది" అని కమిషనర్? రంగనాథ్ తెలిపారు.

"అమీన్‌పూర్ మున్సిపాలిటీ(పురపాలక) పరిధిలోని మరిన్ని ప్రాంతాల్లో ఇదే తరహాలో చెరువులు, రోడ్లు, పార్కులు ఆక్రమణకు గురైనట్లు అన్ని ప్రాంతాల నుంచి కంప్లైంట్?లు వస్తున్నాయి. ఆ ఫిర్యాదులన్నింటిపైనా పూర్తిస్థాయిలో విచారణ చేస్తాం. మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ భూమి ఎక్కువగా ఉండడంతో కబ్జాలు ఎక్కువగా జరుగుతున్నాయని కంప్లైంట్?లు వస్తున్నాయి. ఆక్రమించిన వారు ఎవరైనా సరే చట్టపరంగా చర్యలు తీసుకుంటాం"–రంగనాథ్, హైడ్రా కమిషనర్? చెరువుల పునరుద్ధరణే ప్రధాన అజెండా : చెరువుల పునరుద్ధరణ అనేది తమ ప్రధాన అజెండాగా పెట్టుకున్నట్లుగా రంగనాథ్ తెలిపారు. ఆక్రమణకు గురైన రోడ్లను కూడా పునరుద్ధరిస్తామని వివరించారు. ఆక్రమించిన వారు ఎవరైనా సరే చట్టపరంగా తగు చర్యలు తీసుకుంటామన్నారు. అధికారులు తప్పు చేసినట్లు విచారణలో తేలితే తప్పనిసరిగా కఠిన చర్యలు తీసుకుంటామని హైడ్రా కమిషనర్ రంగనాథ్? వెల్లడించారు.

# సోషల్ మీడియా వారియర్స్‌పై ఎటాక్ మూడ్



**హైదరాబాద్ :** ఏపీలో సోషల్ మీడియా వేదికగా వివాదాస్పద కామెంట్స్, మహిళల వ్యక్తిగత హానానికి ఇబ్బంది కలిగేలా ప్రవర్తించిన సోషల్ మీడియా యాక్టివిస్టులను పోలీసులు అరెస్టు చేస్తున్న విషయం తెలిసిందే. సేమ్ టు సేమ్ అదే రీతిలో తెలంగాణలో సైతం పోలీసులు అదే పంథాలో వివాదాస్పద కామెంట్స్ చేస్తున్న సోషల్ మీడియా యాక్టివిస్టులపై చర్యలకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగానే వివాదాస్పద కామెంట్స్ చేస్తూ, రెచ్చగొట్టే ధోరణిలో సోషల్ మీడియాలో పోస్టులు పోస్ట్ చేస్తున్నట్లుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న టిఆర్ఎస్ సోషల్ మీడియా ఇంచార్జ్ ను పోలీసులు అరెస్ట్ చేశారు. దీనితో ఏపీలో కొనసాగుతున్న అరెస్టుల పర్వం తెలంగాణకు పాకిందని ప్రచారం సాగుతోంది.బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇంచార్జ్ కొణతం దిలీప్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సోషల్ మీడియా వేదికగా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారన్న ఫిర్యాదులు నేపథ్యంలో సిసిఎస్ పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. అయితే కోర్టు ఆదేశాలతో సిసిఎస్ లో విచారణకు దిలీప్ హాజరయ్యారు. విశాల్ అనంతరం దిలీప్ ను అరెస్టు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. అదుపులోకి తీసుకున్న పోలీసులు వైద్య పరీక్షల కోసం ఉస్మానియాకు తరలించారు.బీఆర్ఎస్ పార్టీకి సంబంధించిన సోషల్ మీడియా ఇంచార్జ్ గా గల దిలీప్ అరెస్టు కావడంతో బీఆర్ఎస్ శ్రేణులు షాక్ కు గురయ్యారు. సోషల్ మీడియా వేదికగా పలు వివాదాస్పద పోస్టులు పోస్ట్ చేశారన్నది ఆరోపణ కాగా, సీసీఎస్ పోలీసులు ఆదిశగా విచారణ కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది. అసలు సోషల్ మీడియా ద్వారా ఎన్ని అకౌంట్స్ హ్యాండిల్ చేస్తున్నారు?మహిళల వ్యక్తిగత హననానికి దారి తీసేలా పోస్టులు పోస్ట్ చేయడం వెనక కుట్ర ఏదైనా ఉందా? అనే కోణంలో కూడా పోలీసులు విచారించినట్లు సమాచారం. తెలంగాణ అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి సోషల్ మీడియాలో జరుగుతున్న ట్రోలింగ్స్ ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం అందరికీ తెలిసిందే. అలాగే ఈ ట్రోలింగ్స్ వ్యవహారంతో మంత్రి కొండా సురేఖ సీరియస్ కావడం, ఆమె చేసిన కామెంట్స్ వివాదాస్పదమై సంచలనంగా మారి, ప్రస్తుతం న్యాయస్థానంలో విచారణ కొనసాగుతున్నాయి. అందుకే సోషల్ మీడియాలో హద్దులు మీరి పోస్టింగ్స్ చేస్తున్న వారిపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు తెలంగాణ పోలీసులు తెలుపుతున్నారు. ఎవరైనా రెచ్చగొట్టే ధోరణిలో పోస్టులను పోస్ట్ చేస్తే చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు.

# కేటీఆర్ అరెస్ట్‌పై యూ టర్నేనా





**హైదరాబాద్ :** దీపావళి బాంబులు అన్నారు. ఏ టైమ్‌లో ఏదైనా జరగొచ్చు అన్నారు. కేటీఆర్ అరెస్ట్ ఖాయమన్నారు. ఓ నాలుగు రోజుల హడావుడితో..తెలంగాణ పొలిటికల్ మూడ్‌నే మార్చేశారు కాంగ్రెస్ నేతలు. సీన్ కట్ చేస్తేకేటీఆర్‌ను అరెస్ట్ చేస్తే సిచ్యువేషన్ ఎలా ఉంటుందని లెక్కలు వేసుకుంటున్నట్లు తెలుస్తోంది.ప్రభుత్వాన్ని నిత్యం ఏదో ఒక ఇష్యూతో ఇరకాటంలో పెట్టే ప్రయత్నం చేస్తున్న..కేటీఆర్‌ను అరెస్ట్ చేసి జైలుకు పంపాలనికాంగ్రెస్‌లో ఒక వర్గం నేతలు బలంగా డిసైడ్ అయ్యారట. గత సర్కార్ హయాంలో కేటీఆర్ నిర్వహించిన మంత్రిత్వ శాఖల్లో అక్రమాలపై ఆయనను అరెస్ట్ చేస్తే అంతా సైలెంట్ అయిపోతారని భావించారట. కానీ ఇప్పుడుకాంగ్రెస్ నేతలే డైలమాలో పడ్డారట.బీఆర్ఎస్ ప్రభుత్వ స్కీముల్లో స్కామ్‌లు జరిగాయని అప్పట్లో కాంగ్రెస్ పెద్ద ఎత్తున విమర్శలు చేసింది. కానీ ప్రభుత్వంలోకి వచ్చి ఏడాది అవుతున్నా ఇప్పటివరకు ఏ విషయంలోకేసీఆర్ ఫ్యామిలీని ఫిక్స్ చేయలేకపోయామని కాంగ్రెస్ అంతర్గత సమావేశాల్లో చర్చ జరిగిందట. ఏదో ఒకదాంట్లో కార్నర్ చేసి జైలుకు పంపాల్సిందేనని పార్టీలో కొందరు నేతలు పట్టుబడుతున్నారట.ఫార్ములా ఈ రేస్ నిధుల విడుదల నిబంధనలకు విరుద్ధంగా జరిగిందని.. కేటీఆర్ అడ్డంగా బుక్కయ్యారని అరెస్ట్ చేయాలని పార్టీ నేతల నుంచి డిమాండ్ వచ్చింది. ఇదే విషయంలో కొందరు కాంగ్రెస్ నేతలు లీకులు కూడా ఇచ్చారు. కేటీఆర్‌ను అరెస్ట్ చేయడం కోసం గవర్నర్ అనుమతి కోరుతూ ప్రభుత్వం లేఖ రాసింది. ఈ విషయం ఎటూ తేలకముందే మరో అంశం తెరపైకి వచ్చింది. అదే లగచర్ల ఘటన.సీఎం రేవంత్ రెడ్డి సొంత కొడంగల్ నియోజకవర్గంలో ఫార్మాసిటీ కోసం భూసేకరణపై లగచర్ల పెద్దదుమారం లేచింది. లగచర్లలో కలెక్టర్‌తో పాటు అధికారులపై రైతులు తిరగబడ్డారు. ఇదంతా జరగడానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆరే కారణమనికాంగ్రెస్ ఆరోపిస్తోంది.దాడికి సూత్రధారిగా భావిస్తున్న సురేష్ అనే వ్యక్తి.. మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డికి పలుమార్లు కాల్స్ చేశారని..స్వయంగా కేటీఆర్‌తో మాట్లాడారని..ఆ తర్వాతే దాడి జరిగిందని అంటోందికాంగ్రెస్. ఆరోపణలకు బలం చేకూరేలా పోలీసుల రిమాండ్ రిపోర్ట్‌లో కేటీఆర్ పేరు ప్రస్తావించడం పొలిటికల్‌గా మరింత హీట్ పెంచుతోంది. ఈ విషయంలో కేటీఆర్‌ను అరెస్ట్ చేయాలనే డిమాండ్ కూడా కాంగ్రెస్‌లో బలంగా వినిపించింది. కొందరు నేతలు కేటీఆర్‌ను అరెస్ట్ చేయాలంటూ ఓపెన్‌గానే కామెంట్స్ చేశారు.లగచర్ల ఘటనలో కేటీఆర్‌ను అరెస్ట్ చేస్తే జరిగే పరిణామాలపై కాంగ్రెస్ లోతుగా ఆలోచన చేసిందట. లగచర్ల అంశం రైతులతోముడిపడి ఉండటం..అరెస్ట్ అయినవారంతా ఎస్టీ లంబడా సామాజికవర్గానికి చెందినవారు కావడంతో కాంగ్రెస్ పునరాలోచనలో పడినట్లు తెలుస్తోంది.ఈ ఘటనలో కేటీఆర్‌ను కార్నర్ చేసి అరెస్ట్ చేస్తే రాజకీయంగా కాంగ్రెస్‌కు మరింత నష్టం జరిగే అవకాశం ఉందని భావిస్తోందట. రైతులు.. అందులోనూ లంబాడ సామాజికవర్గంలో కేటీఆర్‌కు, బీఆర్ఎస్‌కు సానుభూతి పెరిగే ఛాన్స్ ఉందని ఆలోచనలో పడ్డారట. అందుకే లగచర్ల ఘటనలో కేటీఆర్ అరెస్ట్‌పై హస్తం పార్టీ సైలెంట్ అయినట్లు టాక్ వినిపిస్తోంది.ఏదో ఒక ఇష్యూలో కేటీఆర్‌ను అరెస్ట్ చేయాలని కాంగ్రెస్ నేతలు బలంగా ఫిక్స్ అయిపోయారట. లగచర్ల ఘటన..రైతులు, ఎస్టీలతో ముడిపడి ఉండటంతో కాస్త వెనక్కి తగ్గినా కేటీఆర్‌ను జైలుకు పంపడం మాత్రం ఖాయమంటున్నారు కాంగ్రెస్ నేతలు. ఫార్ములా ఈ రేస్ కేసులో గవర్నర్ అనుమతి రాగానే..కేటీఆర్‌ను అరెస్ట్ చేసి జైలుకు పంపిస్తారట.అయితే ఫార్ములా ఈ రేస్ అయినా..లగచర్ల ఘటనా అయినా అరెస్ట్ చేస్తే చేసుకోండి..తగ్గేదేలే అంటున్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. ఇలా కేటీఆర్ అరెస్ట్ ఇష్యూ హాట్ టాపిక్‌గా ఉండి చల్లబడిపోతుందా..లేక అరెస్ట్ వరకు వ్యవహారం వెళ్తుందా అనేది మాత్రం సస్పెన్స్‌గానే మారింది.

# ఎయిర్ పోర్టుకు లైన్ క్లియర్



**వరంగల్ :** రాష్ట్రంలో ప్రాచీన ఎయిర్ పోర్టుగా పేరున్న వరంగల్ లోని మామునూరు విమానాశ్రయ పునరుద్ధరణకు లైన్ క్లియర్ అయింది. దాదాపు 32 ఏళ్ల కిందట మామునూరు ఎయిర్ పోర్టు మూత పడగా.. ఇన్నాళ్లు దానిపునరుద్ధరణ అంశం కాగితాలకే పరిమితం అయింది. ఎయిర్ పోర్టు పునరుద్ధరణపై ప్రభుత్వం సీరియస్ ఫోకస్ పెట్టిందివరంగల్ ఎయిర్‌పోర్ట్ పునరుద్ధరణకు లైన్ క్లియర్ అయ్యింది. రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు జీఎంఆర్ సంస్థ 150 కిలోమీటర్ల నిబంధనను విరమించుకోగా.. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ఎయిర్ పోర్టు పునరుద్ధరణకు అవసరమైన 253 ఎకరాల భూ సేకరణకు రూ.205 కోట్లు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఈ నెల 19న వరంగల్ కు రానున్న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఎయిర్ పోర్టు పునరుద్ధరణ పనులకు శ్రీకారం చుట్టనున్నారుమామునూరు విమానాశ్రయానికి మొత్తం 1,875 ఎకరాల స్థలం ఉండేది. ఈ స్థలంలో 6.6 కి.మీ రన్ వే, పైలట్, సిబ్బంది క్వార్టర్స్, పైలట్ శిక్షణ కేంద్రం, ఒకటి కన్నా ఎక్కువ టెర్మినళ్లు ఉండేవి. కాగా, విమానాశ్రయానికి చెందిన 468 ఎకరాల భూమిలో టీజీఎస్పీ ఫోర్త్ బెటాలియన్, పోలీస్ శిక్షణ కేంద్రాన్నిఏర్పాటు చేశారు. 700 ఎకరాల్లో ప్రభుత్వ డెయిరీ పాం నిర్మించారు.మిగిలిన స్థలం చుట్టూ రక్షణగా ఇటీవల ఎయిర్ పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు ప్రహరీ నిర్మించారు. ఇక మిగిలిన దాంట్లో విమానాశ్రయాన్నిఅంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయడానికి 943.14 ఎకరాల భూమి అవసరం కాగా ప్రస్తుతం 696.14 ఎకరాల భూమి అందుబాటులో ఉంది. దానికి తోడు అదనంగా కావాల్సిన మరో 253 ఎకరాల భూమిని అధికారులు గతంలోనే గుర్తించారు. కానీ భూ సేకరణ అంశం కొన్నాళ్లుగా ఆగుతూ సాగుతూ వచ్చింది.గత బీఆర్ఎస్ సర్కారు కూడా భూ నిర్వాసితులకు పరిహారం ఇచ్చి భూమిని సేకరించడం పట్ల అశ్రద్ధ వహించింది. బీఆర్ఎస్ సర్కారు దాదాపు పదేళ్ల పాటు నాన్చుతూ రాగా.. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం అడుగు ముందుకు వేసింది. దీంతో విమానాశ్రయం డీపీఆర్ రెడీ చేయాల్సిందిగా ఆర్ అండ్ బీ శాఖ ఎయిర్ అథారిటీ ఆఫ్ ఇండియాను కోరనుందిమామూనూరు ఎయిర్ పోర్టు పునరుద్ధరణకు కావాల్సిన భూమిలో నక్కలపల్లి, గుంటూరుపల్లి, గాడిపల్లి గ్రామాలకు చెందిన 233 మంది రైతులకు సంబంధించిన వ్యవసాయం, అసైన్డ్ భూములు,లే అవుట్ ప్లాట్లు, 13 నివాస గృహాలున్నాయి. దీంతో ప్రభుత్వం భూ సేకరణకు నిధులు విడుదల చేసింది. దీంతో భూ సేకరణకు అడ్డంకి తొలగిపోయినట్లైంది. అంతేగాకుండా మామునూరు ఎయిర్ పోర్ట్ పునరుద్ధరణకుజీఎంఆర్ సంస్థ పెట్టిన 150 కి.మీ నిబంధనను విరమించుకుంది. భూ నిర్వాసితులకు తగిన న్యాయం చేస్తామని ఇటీవల మంత్రి కొండా సురేఖ, ఎంపీ కడియం కావ్య, కలెక్టర్ సత్యశారద సమక్షంలో హామీ ఇచ్చారు.దీంతో తొందర్లోనే కొత్త రన్ వే విస్తరణ, టెర్మినల్ భవనాలు, ఏటీసీ (ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్), నేవిగేషనల్ ఇన్‌స్ట్రుమెంట్ ఇన్స్టాలేషన్ జరగనున్నాయి. కాగా ఎయిర్ పోర్టు పునరుద్ధరణకు ఈ నెల 19న వరంగల్ పర్యటనకు రానున్న సిఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శ్రీకారం చుట్టనున్నారు. తొందర్లోనే ఇక్కడి నుంచి గాలి మోటార్లు ఎగరనుండటంతో ఓరుగల్లు జనాల్లో హర్షం వ్యక్తమవుతోంది.

## సంపాదకీయం

# అనవసర గర్భసంచి తొలగింపులను ఆపలేమా?

అమెరికాలో 'గర్భసంచి తొలగింపు' ఆపరేషన్‌లు ప్రతి 10,000 మందిలో 55 మందికి జరిగితే, ఇంగ్లండ్‌లో కేవలం 20 మందికి మాత్రమే జరిగాయి. కానీ ఎంతో అభివృద్ధి చెందినవిగా, ఘనంగా చెప్పుకుంటున్న మన రెండు తెలుగు రాష్ట్రాల్లో మాత్రం 10,000 మందిలో 920 మందికి ఈ ఆపరేషన్‌లు జరగడం దారుణం. అది కూడా స్త్రీలకు 29 ఏళ్ల వయస్సులోనే ఈ ఆపరేషన్లు చేస్తున్నారంటే, స్త్రీల ఆరోగ్యం పట్ల ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరి ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుంది. సమాజంలో స్త్రీల ఆరోగ్యం నిర్లక్ష్యం చేయబడుతోంది అనేది ఒక వాస్తవం. సమాజంలో స్త్రీ ఆరోగ్యానికి ఇచ్చే విలువ, ఆ స్త్రీకి సమాజం ఇచ్చే ప్రాధాన్యతపై ఆధారపడి ఉంటుంది. అందువల్ల తక్కువగా చూడబడే స్త్రీ ఆరోగ్యం విలువ కూడా తక్కువగానే ఉంటుంది. ఒకప్పుడు బాగా పనిచేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు సైతం ఇప్పుడు నిర్వీర్యమై పోయాయి. ఈ రోజున స్త్రీల శరీరాలు ప్రయోగ శాలలుగా మార్చబడ్డాయి. ఆధునిక వైద్యం వాణిజ్యంగా మారిపోయిన తర్వాత ప్రజలకు వైద్యం అనేది అందని ద్రాక్ష పండే అయింది. ప్రభుత్వాసుపత్రులు నామమాత్రమైపోయిన ఈ సందర్భంలో ప్రభుత్వాలు స్త్రీ ఆరోగ్యానికి ఎంతటి ప్రాధాన్యతను ఇస్తున్నాయో పరిశీలిస్తే, ఆశ్చర్యకరమైన వాస్తవాలు కనబడతాయి. వైద్యులు స్త్రీల జీవితాలతో, ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న ఈ సందర్భంలో డా.సామవేదం వెంకట కామేశ్వరి, సూర్యప్రకాశ్ దంపతులు 2001లో మెదక్ జిల్లా సదాశివపేటలో వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నప్పుడు మునిపల్లె మండలంలోని దాదాపు 20 గ్రామాల్లో 171 మందికి గర్భసంచిలు అతి పిన్న వయస్సులోనే తొలగించారని తెలుసుకున్నప్పుడు ఆశ్చర్యానికి లోనయ్యారు. ఈ ఘోరమైన అన్యాయాన్ని ఎలాగైనా ఆపాలనే పట్టుదలతో చిత్తశుద్ధితో ూ×ఖీజు ఎ=+ సంస్థ ద్వారా మెడికల్ ఎథిక్స్ విభాగంలో దీన్ని ఒక కేసు కింద తీసుకుని (2009-12) మధ్య కాలంలో ఈ అంశాన్ని చర్చించింది. "గర్భసంచిని కాపాడుకుందాం సమాజాన్ని బలపరుద్దాం "అనే పుస్తకాన్ని మొదట 2017 సంవత్సరంలో ప్రచురించారు. తెలంగాణా ప్రభుత్వ సహకారంతో 2018 సంవత్సరం జనవరి నుండి ఆగస్టు వరకు యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆరోగ్య సిబ్బందికి, ఆశా వర్కర్లకు, మహిళా సమాఖ్య సభ్యులకు, 81 గ్రామాల్లో 16000 మందికి పైగా స్త్రీలకు పెద్ద ఎత్తున గర్భసంచి ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. అంతేగాక రెండు తెలుగు రాష్ట్రాల్లో అనేక పాఠశాలల్లో, కాలేజీలలో విద్యార్థినులకు గర్భసంచి ప్రాధాన్యత గూర్చి వివరించారు. ఇక జాతీయ స్థాయిలో దేశంలో సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ డి.వై.చంద్రచూడ్, జస్టిస్ జె.బి.ప్రాదివాలా ధర్మాసనం 2023 ఏప్రిల్ 5న గర్భసంచి తొలగింపు ఆపరేషన్లను కట్టడి చేస్తూ 3 నెలల కాల వ్యవధిలో రాష్ట్ర ప్రభు త్వాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆరోగ్యశాఖకు మార్గదర్శకాలు జారీ చేసింది. అయినా ఇంతవరకు క్షేత్రస్థాయిలో ఎటువంటి చర్యలు అమల్లోకి రాలేదు. వీరి కృషి ఫలితంగానే ప్రభుత్వ ఆసుపత్రులలో ఆరోగ్యశ్రీ పథకాలలో, అప్పటివరకు విచ్చలవిడిగా అమలవుతున్న అనవసర గర్భసంచిల ఆపరేషన్లను గతంలో 2011లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తొలగించింది. ఈరోజున వైద్యరంగం లో ఎన్నో పరిశోధనలు జరుగుతున్నప్పటికి, ఆధునిక వైద్య వ్యవస్థ, పునరుత్పత్తి విషయంలోనూ, స్త్రీల ఆరోగ్య విషయం లోనూ నిర్లక్ష్యం చేయబడుతోంది. సాధారణంగా వారు ఎదుర్కొనే తెల్లబట్ట, దురద, దుర్వాసన, పొత్తి కడుపు నెప్పి, ఒళ్లు నొప్పులు, నీరసం లాంటి కారణాలతో స్త్రీలు గర్భసంచిని తొలగించుకుంటున్నారు. దీనివల్ల స్త్రీల జీవితాలు మరింత దుర్భ రంగా మారుతున్నాయి దాన్ని ఎవరు సరిచేస్తారు? తొలగించిన అవయవాల పనులను అవి స్రవించే హార్మోన్లలను ఎలా భర్తీ చేస్తారు? అయితే, వీటన్నిటి వెనక సామాజిక, ఆర్థిక సాంస్కృతిక దృక్కోణాలు ఉన్నాయి. స్త్రీకి తన శరీరం మీద, తన ఆరోగ్యం పట్ల నిర్ణయాధికారం లేదు. అందువల్లనే స్త్రీల ఆరోగ్యంపై పురుషుడి పెత్తనం, సమాజం అదుపు ఉంటాయి. స్త్రీ పిల్లల్ని కనాలా!వద్దా! కంటే ఎంతమందిని కనాలి? ఎవరిని కనాలి? (ఆడ,మగ) అనే విషయాలలో నిర్ణయం పురుషుడిదే. స్త్రీల ఆరోగ్యం గురించి పట్టించుకోని ఈ ప్రభుత్వాలు, ఈ వ్యవస్థలు స్త్రీలు ఎలా ఉండాలో, ఎలా ఉండకూడదో శాసిస్తుంది. కాబట్టి వ్యవస్థీకృతం చేయబడ్డ ఈ సమాజంలోనే స్త్రీ మనుగడ సాగించాల్సి వస్తోంది. దానికి తోడు స్త్రీల అవగాహన లేమి సామాజిక, ఆర్థిక పరిస్థితులు కారణాలుగా ఉంటున్నాయి'. వెనకబడిన సామాజిక వర్గాల వారి పరిస్థితి కూడా ఇందుకు దోహదమవుతోంది. స్త్రీలు తమ ఆరోగ్యం గురించి, గర్భసంచిలను అనవసరంగా తొలగించటం లాంటి విషయాల గురించి, ఓట్ల కోసం వచ్చే రాజకీయ నాయకులను నిలదీయాల్సిన అవసరం ఉంది. ఎన్నికల్లో స్త్రీలు పోటీ చేయ డం ద్వారా రాజకీయంగా కూడా సవా ల్ చేయవచ్చు. ఈ పనిని నేడు ఉనికిలో ఉన్న రాజకీయ పార్టీలు పట్టించుకునే స్థితిలో లేవు. డాక్టర్.కామేశ్వరి లాంటి ఔత్సాహికులైన వైద్యులు వ్యక్తిగత స్థాయిలో చిన్న సంస్థ ద్వారా చేసే ప్రయత్నానికి మహళలు, స్త్రీల సమస్యల కోసం పనిచేసే మహిళా సంఘాలు ముందుకు వచ్చి తమ తోడ్పాటును అందించటం చాలా అవసరం. ఈనాడు లాటిన్ అమెరికా, క్యూబా లాంటి దేశాలు ఇంటిపని, పిల్లల పెంపకం ప్రభుత్వ బాధ్యతగా ఉండాలని మహిళా సంఘాలు పెద్ద ఎత్తున ఆందో ళన చేపడుతున్నాయి. అబార్షన్ హక్కు స్త్రీలకు ఉండాలని, పిల్లలు కనా లా!వద్దా! అనేది స్త్రీలే నిర్ణయించుకోవాలని పోరాడుతున్నా యి. అందువల్ల స్త్రీల సమస్యలపై జరిగే ఈ పోరా టాల నుంచి స్ఫూర్తి పొంది దీన్ని రాజకీయ సమస్యగా గుర్తించి స్త్రీల హక్కులకై పోరాడడం ద్వారా నే స్త్రీల ఆరోగ్య హక్కును సాధించుకోవాల్సి వుంది.

# వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రారంభమైన విద్యార్థుల అంతర్ కళాశాలల క్రీడలు, ఆటల పోటీలు





**రాజేంద్రనగర్,నవంబర్ 19** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థుల అంతర్ కళాశాలల క్రీడలు,ఆటల పోటీలు రాజేంద్రనగర్ విశ్వవిద్యాలయ క్రీడా మైదానంలో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించి శాంతి కపోతాలు ఎగురవేసి క్రీడలను మంగళవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీన్ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ అగ్రికల్చర్ ఇంజనీరింగ్,డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ జెల్లా సత్యనారాయణ,లు హాజరయ్యారు.ఏ పోటీలోనైనా గెలుపోటములు సహజం అన్న పోటీస్ఫూర్తితో పాల్గొనాలని పోటీలలో పాల్గొనడం వలన విద్యార్థుల మధ్య స్నేహభావం ఏర్పడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.చక్కని ప్రతిభను కనబరిచిన విద్యార్థులు జాతీయస్థాయి పోటీలకు ఎంపిక అయ్యే అవకాశం ఉందని జెల్లా సత్యనారాయణ వివరించారు. విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డి.శివాజీ మాట్లాడుతూ...క్రీడల ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు,ఆత్మ స్థైర్యం పెంపొందుతాయని అభిప్రాయపడ్డారు. క్రీడల్లో గెలుపోటములు ముఖ్యం కాదు అని క్రీడల్లో పాల్గొనడం ముఖ్యమనీ,ప్రతిభను,నైపుణ్యాలను ప్రదర్శించడానికి ఇది చక్కని వేదిక అని డీన్ ఆఫ్ కమ్యూనిటీ సైన్స్ డాక్టర్ విజయలక్ష్మి అభిప్రాయపడ్డారు.రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్,వర్సిటీ పాలక మండలి సభ్యులు డాక్టర్ సి.నరేంద్రరెడ్డి స్వాగత ఉపన్యాసం చేశారు.విద్యార్థులు క్రీడా స్ఫూర్తి,అంకితభావంతో క్రీడలలో పాల్గొనాలని ఆయన సూచించారు.క్రీడలు క్రమశిక్షణ,జట్టు స్ఫూర్తి,సమగ్ర అభివృద్ధికి తోడ్పడతాయని ఆయన అన్నారు.యూనివర్సిటీ అబ్జర్వర్,ఫిజికల్ డిపార్ట్మెంట్ హెడ్ డాక్టర్ జె.సురేష్ మాట్లాడుతూ...సృజనాత్మకతను,ప్రతిభను కనబరిచేందుకు ఇది చక్కని అవకాశమని అన్నారు. ఈ క్రీడా పోటీలను వ్యవసాయ కళాశాల రాజేంద్రనగర్ లో నిర్వహించ డానికి అనుమతించిన ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య కి. విశ్వవిద్యాలయ అధికారులందరికీ ఆయన ధన్య వాదాలు తెలియజేశారు.విశ్వవిద్యాలయ పరిధిలోని 11 కళా శాలల నుండి దాదాపు 450 మంది విద్యార్థినీ, విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారు. బాలురకు10 ఈవెంట్లు, బాలికలకు 9 ఈవెంట్లు జరుగనున్నాయి.ఆఫీసర్ ఇన్చార్జి ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ పి.ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ మృత్తికా సదస్సులో పాల్గొన్న వ్యవసాయ శాస్త్రవేత్తలు





**రాజేంద్రనగర్,నవంబర్ 19** అంతర్జాతీయ మృత్తికా శాస్త్ర సమాఖ్య పర్యవేక్షణలో భారత మృత్తికాశాస్త్ర సంఘం,భారత వ్యవసాయ పరిశోధన మండలి,జాతీయ వ్యవసాయ శాస్త్ర అకాడమీ,న్యూఢిల్లీ సంయుక్తంగా "ఆహార భద్రత - నేలల సంరక్షణ,వాతావరణ మార్పుల నియంత్రణ - పర్యావరణ పరిరక్షణ" ప్రధానాంశంగా నిర్వహిస్తున్న ప్రపంచ వృత్తికా సదస్సు - 2024 మంగళవారం న్యూఢిల్లీలో జాతీయ వ్యవసాయ శాస్త్ర అకాడమీ కాంప్లెక్స్ ప్రాంగణంలో నీతి ఆయోగ్ సభ్యుడు ప్రొఫెసర్ రమేష్ చంద్ ముఖ్యఅతిథిగా, భారత వ్యవసాయ పరిశోధనా మండలి మాజీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ త్రిలోచన్ మహాపాత్ర గౌరవ అతిథిగా వ్యవహరించగా భారత వ్యవసాయ పరిశోధన మండలి డైరెక్టర్ జనరల్,భారత మృతికా శాస్త్ర సంఘం అధ్యక్షుడు డాక్టర్ హిమాన్షు పాతక్ అధ్యక్షతన సదస్సు అట్టహాసంగా ప్రారంభమైంది.ఈ సదస్సుకు వివిధ దేశాలు, రాష్ట్రాల నుండి సుమారు 1500 మంది శాస్త్రవేత్తలు, నిపుణులు,పరిశోధన విద్యార్థులు, ప్రభుత్వరంగ,ప్రైవేట్ కంపెనీల భాగస్వామ్య ప్రతినిధులు పాల్గొన్నారు.తెలంగాణ రాష్ట్రం నుండి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం,రాజేంద్రనగర్ ఆధ్వర్యంలోని నేల ఆరోగ్య యాజమాన్య సంస్థ ప్రధాన శాస్త్రవేత్తలు డాక్టర్ కె.పవన్ చంద్రా రెడ్డి (హైదరాబాద్ చాప్టర్ ప్రధాన కార్యదర్శి),డాక్టర్ ఎం. శంకరయ్య శాస్త్రవేత్త, కె.రాజమణి,అఖిల భారత సమన్వయ పరిశోధన ప్రాజెక్ట్ (పశుగ్రాసం)కు చెందిన ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎం.రాజేశ్వర్ నాయక్, వ్యవసాయ కళాశాల,రాజేంద్రనగర్ కు చెందిన ప్రొఫెసర్లు/ ఆచార్యులు డాక్టర్ ఎస్.హరీష్ కుమార్ శర్మ, డాక్టర్ ఎం.శాంతి,డాక్టర్ ఎస్.శ్రీదేవి,పరిశోధన విద్యార్థులు సయేదా నాయర్ సుల్తానా, పి.అనూష, . ఎం.నిర్మిత రెడ్డి,మంజీత్ కౌర్,వి.సాయి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సదస్సులో శాస్త్రవేత్తలు, పరిశోధనా విద్యార్థులు పరిశోధనలు చేసిన వివిధ అంశాలపై పరిశోధనా పత్రాలు సమర్పిస్తారు.ఈ సదస్సులో హైదరా బాదులోని ఐ.సి.ఏ.ఆర్ ఆధ్వర్యంలోని వివిధ వ్యవసాయ పరిశోధన సంస్థలకు చెందిన శాస్త్రవేత్తలు కూడా పాల్గొన్నారు.

# శబరిమలయాత్రకి కాలినడకన బయల్దేరిన అయ్యప్పస్వాములు






## కర్ణాటక కు చేరుకున్న కాటేదాన్ అయ్యప్ప స్వాముల పాదయాత్ర..

**రాజేంద్రనగర్,నవంబర్ 19** మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని కాటేదాన్ అయ్యప్ప స్వామి ఆలయం నుంచి శబరిమలకు ప్రారంభమైన అయ్యప్ప స్వాముల పాదయాత్ర కర్ణాటకకు చేరుకుంది.అయ్యప్ప స్వామి దేవాలయంలో దీక్ష స్వీకరించిన అనంతరం పాదయాత్ర ప్రారంభించారు. అయ్యప్ప స్వాములు సమూహంగా ఏర్పడి శబరిమలకు పాదయాత్రగా వెళ్లారు.తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో 17 రోజుల పాటు పాదయాత్ర చేసిన అయ్యప్ప స్వాములు మంగళవారం కర్ణాటక బార్డర్ కు చేరుకున్నారు.కర్ణాటక బార్డర్లో ప్రత్యేక పూజలు చేసి పాదయాత్ర విజయవంతం అయ్యేలా చూడాలని అయ్యప్ప స్వామిని వేడుకున్నారు. హరిహర పుత్రుని స్మరిస్తూ యాత్ర చేపట్టారు.నలభై ఒక్క రోజుల పాటు నియమనిష్ఠలతో దీక్షను పూర్తిచేసి..తమ మొక్కులను ఇరుముడిగా గట్టి మణికంఠునికి సమర్పిస్తామని గురుస్వాములు నర్సిరెడ్డి గురుస్వామి,వెంకటేష్ సాగర్ గురుస్వామి,రమేష్ రెడ్డి గురుస్వామిలు తెలిపారు.ఐదేళ్ల నుంచి పాదయాత్ర చేస్తూ స్వామివారిని దర్శనం చేసుకుంటున్నట్లు తెలిపారు.శబరిమలకు పాదయాత్రగా తరలిన వారిలో కిషోర్ స్వామి, కొండల స్వామి,సురేందర్ రెడ్డి స్వామి,ప్రవీణ్ స్వామి, నాగరాజు స్వామి,శంకర్ స్వామి,వేణుగోపాల్ స్వామి లు ఉన్నారు.

## బెల్లంపల్లిలో ఇందిరాగాంధీ జయంతి వేడుకలు..

హాజరైన ఎమ్మెల్యే



**బెల్లంపల్లి,నవంబర్19(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఇందిరా గాంధీ జయంతి వేడుకలకు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గడ్డం వినోద్ హాజరయ్యారు.ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల లు వేసి నివాళులర్పించి,కేక్ కట్ చేసి నాయకులకు తినిపించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఇందిరా గాంధీ దేశం కోసం చేసిన సేవలను కొనియాడారు.మహిళా శక్తికి మార్గదర్శిగా నిలిచిన మహోన్నత నాయకురాలు ఇందిరా గాంధీ అని,పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం ఎన్నో చట్టాలను తెచ్చి వాటికి బాటలు వేసిన ఇంద్ర గాంధీ అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు ఓబిసి వైస్ ప్రెసిడెంట్ బండి ప్రభాకర్,మున్సిపల్ చైర్ పర్సన్ శ్వేతా శ్రీధర్,టౌన్ ప్రెసిడెంట్ ముచ్చర్ల మల్లయ్య,రాష్ట్ర ప్రచార కార్యదర్శి నాతరి స్వామి,తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని సందర్శన సీనియర్ అగ్రికల్చరల్ సైంటిస్ట్ డాక్టర్ సంతోష్ కుమార్ సింగ్



**రాజేంద్రనగర్,నవంబర్ 19** న్యూఢిల్లీలోని అమెరికా ఎంబసీలోని యునైటెడ్ స్టేట్స్ డిపార్ట్మెంట్ ఆఫ్ అగ్రికల్చర్ సీనియర్ అగ్రికల్చరల్ సైంటిస్ట్ డాక్టర్ సంతోష్ కుమార్ సింగ్ మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. పరిపాలన భవనంలో డీన్ ఆఫ్ అగ్రికల్చర్, అగ్రికల్చర్ ఇంజనీరింగ్, డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ జెల్లా సత్యనారాయణ,ఇతర విశ్వవిద్యాలయ అధికారులతో సమావేశమయ్యారు.తెలంగాణ సాగు పద్ధతులు, విశ్వవిద్యాలయం చేస్తున్న బోధన, పరిశోధన,విస్తరణ తదితర అంశాల గురించి చర్చించారు.వాతావరణ మార్పులు దాని ప్రభావాలను అధిగమించడానికి అనుసరించాల్సిన వ్యూహాలు,రూపొందించవలసిన ప్రణాళికలు విస్తృతంగా చర్చించారు.

## మన మరుగుదొడ్డి - మన ఆత్మగౌరవం




**నిజాంపేట,నవంబర్19(సూర్యరేఖ)** ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా మరుగుదొడ్లు మన ఆత్మ గౌరవాన్ని కాపాడతాయని నిజాంపేట మండల పరిధిలోని రాంపూర్ గ్రామ పంచాయతీ సెక్రెటరీ చంద్రహాస్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మరుగుదొడ్లను పరిశుభ్రంగా సుస్థిరంగా ఉపయోగించుకోవాలని సంపూర్ణ స్వచ్ఛతకై మరుగుదొడ్లు క్రియాశీలక పాత్ర వహిస్తున్నాయని ఆయన అన్నారు. అనంతరం రాంపూర్ గ్రామంలో విద్యార్థులచే ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఈశ్వరయ్య,అర్జున్, సుకన్య,చంద్రకాంత్, కుమారస్వామి, విద్యార్థులు పాల్గొన్నారు.

## వరి కొయ్యల కాల్చడంపై రైతులకు అవగాహన..

మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి



**నిజాంపేట,నవంబర్19(సూర్యరేఖ)** నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో మంగళవారం వరి కొయ్యలను పొలములోనే కాల్చడం వల్ల జరిగే నష్టాల గూర్చి రైతులకు వివరించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వరి కొయ్యలను కాల్చడం వలన సేంద్రియ కర్బన శాతం భూమిలో తగ్గిపోతుందని,అలాగే పంటకు సహకరించే బాక్టీరియా,సూక్ష్మ జీవులు చనిపోవడం వల్ల తెగుళ్లు వ్యాప్తి చెందే అవకాశం ఉంటుందన్నారు.నేలలు నిస్సారంగా మారి పంటదిగుబడులు తగ్గుతాయని తెలిపారు. అనంతరం గ్రామంలో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి సన్న వరి ధాన్యంకు సంబంధించి గింజ పొడవు వెడల్పు ఎంత క్వాలీ పర్స్ ద్వారా రైతులకు తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమములో వ్యవసాయ విస్తీర్ణ అధికారులుశ్రీలత, రాజు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో గత బీఆర్ ఎస్, నేటి కాంగ్రెస్ ప్రభుత్వాలు విఫలం





**సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు,రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రోడ్డు ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ కార్యదర్శి జాజాల రుద్రకుమార్**

**రాజేంద్రనగర్,నవంబర్19**ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం,నేటి కాంగ్రెస్ ప్రభుత్వాలు రెండూ విఫలమయ్యాయని సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు,రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రోడ్డు ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ కార్యదర్శి జాజాల రుద్రకుమార్ దుయ్యబట్టారు.కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు ఆర్టీసీ ఆధ్వర్యంలో ఎన్ని ధర్నాలు,నిరసనలు తెలిపినా నాటి బీఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆర్టీసీ కార్మికులకు మద్దతు ఇచ్చి,ఇప్పుడు అధికారంలోకి వచ్చాక ఆర్టీసీని విస్మరించారని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ కేవలం ఆర్టీసీ కార్మికులను రాజకీయంగా వాడుకున్నారని మండిపడ్డారు. సీఐటీయూ పిలుపులో భాగంగా మంగళవారం రాజేంద్రనగర్ ఆర్టీసీ డిపో ముందు ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ...గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిరంకుశంగా కార్మికులపై బెదిరింపులకు పాల్పడుతూ, గుర్తింపు సంఘాలు ఉండకూడదంటూ నిర్దాక్షిణ్యంగా వ్యవహరించారన్నారు.ఆ సమయంలో సమ్మె చేసిన కార్మికులకు నాటి ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇచ్చిందన్నారు.నేడు కాంగ్రెస్ మేనిఫెస్టోలో మహిళలకు ఉచిత బస్సు అని తెలిపి ఇప్పుడేమో కార్మికులపై భారం మోపుతున్నారని తెలిపారు.ఆర్టీసీలో నూతనంగా ఎలాంటి నియమకాలు చేపట్టకుండా ఉన్న కార్మికులతోనే వారి హామీలను నెరవేరుస్తున్నట్లు తెలిపారు.కానీ ఆర్టీసీ కార్మికులపై భారం మోపుతుందన్నారు.ఆర్టీసీ కార్మికులకు రావాల్సిన పీఆర్సి,పెండింగ్ బకాయిలు ఇవ్వకుండా పని భారాన్ని పెంచిందని తెలిపారు.అదనపు పనికి ఓటీ కట్టించడంలోనూ విఫలమవుతున్నారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీలో తీసుకొచ్చినటువంటి కొత్త బస్సులో పర్మనెంట్ డ్రైవర్లను కేటాయించకుండా కాంటాక్ట్ కార్మికులను తీసుకోవడం దుర్మార్గమన్నారు.ఆర్టీసీ కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తివేయాలన్నారు. గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని, పీఎఫ్,ఎస్ఆర్బిఎస్,ఎస్ బిటి ట్రస్టులకు కార్మిక సంఘాల భాగస్వామ్యంతో బోర్డ్ ఏర్పాటు చేయాలన్నారు.ఆర్టీసీలో నిర్వహణకు సంబంధించి కార్మిక సంఘాలను భాగస్వామ్యం చేయాలన్నారు.ఆర్టీసీలో ప్రజాతంత్ర హక్కులను పునరుద్ధరించాలని,కార్మికులపై వేధింపులు ఆపాలన్నారు.బస్సుల సంఖ్యలో పెంచాలి వీటి సమస్యలు పరిష్కరించాలని సీఐయూటీ డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.ఈ సమస్యలను పరిష్కరించని ఎడల రాబోయే రోజుల ఉద్యమానికి సిద్ధమవుతామని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ముజీబ్, తోఫిక్,ఎండి కుమార్,ఎస్ నరేష్,మహేష్, రాజు,సుధాకర్ యాదవ్,రవి,భవన నిర్మాణ కార్మిక సంఘం రాజేంద్రనగర్ మండల అధ్యక్షులు బచ్చలకూర స్వామి,ఆర్టీసీ ఎస్ డబ్ల్యూఎఫ్ నాయకులు కృష్ణ,చంద్రయ్య,ఆర్టీసీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# భూ నిర్వాసితులకు అండాగా బిజెపి భరోసా





**అసైన్డ్ భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్..**
**రైతులకు నష్టరిహారం చెల్లించకుంటే పోరాటం తప్పదు..**
**మాజీ ఎంపీ,డాక్టర్ బూర నర్సయ్యగౌడ్**

**ఇబ్రహింపట్నం,నవంబర్19(సూర్యరేఖ)** భూమి కోల్పోయిన రైతు కుటుంబానికి కంపెనీలో వాటాతో ఉద్యోగం కల్పించాలని భునగిరి మాజీ ఎంపి డాక్టరు బూర నర్సయ్య గౌడ్ డిమాండ్ చేశారు. ఇబ్రహీంపట్నం మండలం వెలిమినేడు గ్రామంలో ఏరోస్పేస్ కంపెనీ కోసం ప్రభుత్వం సేకరణ కార్యక్రమం చేపట్టింది.భూములు కోల్పోతున్న భూనిర్వాసితులకు అండాగా బిజెపి భరోసా సభ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భునగిరి మాజీ ఎంపి డాక్టరు బూర నర్సయ్యగౌడ్ హాజరైయ్యారు.అనంతరం ఆయన మాట్లాడుతూ... వెలిమినెడు గ్రామంలో ఏరోస్పేస్ కంపెనీ కోసం ప్రభుత్వం భూసేకరణ చేపట్టింది.భూములు కోల్పోయిన బాధితులు అందరూ చిన్నా సన్నకారు రైతులె కావున వారందరూ తీవ్రంగా నష్టోతున్నారు. భూనిర్వాసితులకు మార్కెట్ ధర కట్టివ్వాలి, భూచట్టం ప్రకారం ఏదైతే కంపెనికి భూమి ఇస్తున్నారో ఆ కంపెనిలో రైతులకు వాటా ఇవ్వాలి డిమాండ్ చేశారు.అలాగే భూమికి బదులుగా భూమి కేటాయించాలి స్పష్టం చేశారు.భూ నిర్వాసిత రైతూ కుటుంబాలకు బీజేపీ పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుంది అని భరోసా కలిపించడం జరిగింది. రైతులకు తెలియకుండా భూ సర్వే చేస్తే ఉద్యమం తప్పదని పిలుపునిచ్చారు.ఎన్నికల హామీలో ప్రకారం అసైన్ భూములకు పట్టాలు ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో జక్క రవీందర్ రెడ్డి,మర్రిపల్లి అంజయ్య యాదవ్,పోరెడ్డి అర్జున్ రెడ్డి,పోసుపల్లి ప్రతాప్,అందే శ్రీశైలం,జోగి రెడ్డి,భూ పోరాటం సమితి నాయకులు బస్సు శ్రీకాంత్ రెడ్డి,మంద కుమార్,మాధవ శేఖర్,గట్టు విజేందర్, ధనంజయ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పవన్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ షోరూమ్ ప్రారంభం..

**పాల్గొన్న ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి**




**ఇబ్రహీంపట్నం, నవంబర్ 19 (సూర్యరేఖ)** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని బొంగులూరు చౌరస్తాలో పవన్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ షోరూమ్ లో మారుతి సుజుకి న్యూ డాజ్ లింగ్ డిజైర్ లాంచింగ్ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సిక్స్ ఎయిర్ బ్యాగ్స్, సేఫ్టీలో ఫైవ్ స్టార్ రేటింగ్,వినియోగదారులకు డిజైర్ కొత్త మోడల్ లో చాలా ఫీచర్స్ ఉన్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఏసిపి కెపివి రాజు, నాయకులు పల్లె గణేష్ గౌడ్, మేనేజర్ నరేష్, శ్రీనివాస్, రిషికేశ్ రెడ్డి, పవన్ మోటార్స్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## భారత దేశ తొలి మహిళా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 107వ జయంతి వేడుకలు



**తుర్కయంజాల్,నవంబర్19( సూర్యరేఖ)** భారతదేశ తొలి మహిళా ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ 107వ జయంతి సందర్భంగా తుర్కయంజాల్ మున్సిపాలిటీలోని అంబేద్కర్ చౌరస్తాలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కౌన్సిలర్ కొత్త కురుమ మంగమ్మ శివకుమార్,టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివకుమార్ ఘనంగా తొలి మహిళా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కొత్త కుర్మా శివకుమార్ మాట్లాడుతూ...ఇందిరా గాంధీ దేశం కోసం చేసిన సేవలను మహిళా శక్తికి మార్గదర్శిగా నిలిచిన మహెూన్నత నాయకురాలు ఇందిరా గాంధీ అని,పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం ఎన్నో చట్టాలను తెచ్చి వాటికి బాటలు వేసిందని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు గోపాల్ రెడ్డి భాస్కర్ రావు,గుండ్ల తిరుమలేష్,గుండ్ల అర్జున్, గుండ్ల శ్రీశైలం,ఎరుకలి రవి,సైదులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.


## సొసైటీ ఆధ్వర్యంలో చెక్కును అందిస్తున్న బాజే చంద్రం..



**నిజాంపేట,నవంబర్19(సూర్యరేఖ)** రైతులు ఆర్థికంగా ఎదగాలనే కృతనిత్యంతో రామాయంపేట సొసైటీ ఉందని సొసైటీ చైర్మన్ బాదే చంద్రం అన్నారు.ఈ మేరకు నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ గ్రామానికి చెందిన బాజ కవితకు రామాయంపేట సొసైటీ ద్వారా గొర్రెల లోన్ క్రింద రూ. 55,9500/-చెక్కును మంగళవారం అందించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో సీఈఓ పుట్టి నర్సింలు, ఆకుల మహేందర్,పాల్గొన్నారు.ద

## సాంస్కృతిక సారథి చైర్మన్ గా వెన్నెలకు హార్దిక శుభాకాంక్షలు తెలిపిన

**నిజాంపేట మండల కాంగ్రెస్ నాయకులు**



**నిజాంపేట,నవంబర్19(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ గా తూప్రాన్ ముద్దు బిడ్డ గద్దర్ అన్న కూతురు వెన్నెల ను నియమించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నిజాంపేట మండల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నసీరుద్దీన్,మాజీ సర్పంచ్ కొమ్మట సత్యనారాయణ, ధన్యవాదములు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఉద్యమ గొంతుకలకు ఊతంగా నిలిచే 'తెలంగాణ సాంస్కృతిక సారథి'కి చైర్‌పర్సన్‌గా డాక్టర్ గుమ్మడి వెన్నెల కీర్తిశేషులు గద్దర్ కూతురుని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసి నియమించిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు,రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్,మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు,మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు,లకు కృతజ్ఞతలు తెలిపారు.గద్దర్ తూప్రాన్ ప్రాంతం కావడంతో తూప్రాన్ మండలంకు ఎంతో గర్వకారణమని, వెన్నెలకు చైర్మన్ పదవి రావడం చాలా సంతోషంగా ఉందని ప్రకటన ద్వారా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కొలుగూరి నాగిరెడ్డి పాల్గొన్నారు.

## దేశానికి ఇందిరాగాంధీ చేసిన సేవలు ప్రతి ఒక్కరు గుర్తు చేసుకోవాలి..

**రాష్ట్ర మహిళ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కుమారి అద్దేశి సదాలక్ష్మి**



**రాజేంద్రనగర్,నవంబర్ 19** మాజీ ప్రధాని ఇందిరాగాంధీ దేశాన్నికి చేసిన సేవలను ప్రతి ఒక్కరు గుర్తు చేసుకోవాలని రాష్ట్ర మహిళ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు,గ్రేస్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు కుమారి అద్దేశి సదాలక్ష్మి అన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్ సాయిబాబానగర్ చౌరస్తాలో ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా అద్దేశి సదాలక్ష్మి మాట్లాడుతూ...భారతదేశానికి మొట్టమొదటి ప్రధానమంత్రిగా ఎన్నికై దేశానికి ఎనలేనని సేవలు చేసి, దేశవ్యాప్తంగా ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు, పక్కా ఇల్లు నిర్మించి, భూమి లేని నిరుపేదలకు భూములు పంచి నిరుపేదల గుండెల్లో చిరస్థాయిగా ఇందిరమ్మగా నిలిచిపోయిందని ఆమె సేవలను కొనియాడారు.పేదలకు సంక్షేమం కోసం 20 సూత్రాల పథకం,గరీబ్ హటావో వంటి పథకాలను ఆమె ప్రవేశపెట్టిందని ఆమె గుర్తు చేశారు. ఇందిరాగాంధీ విశిష్ట సేవలను గుర్తు చేసుకుంటూ, ఆమె చూపించిన నాయకత్వం,దేశానికి అందించిన సేవల గురించి హర్షం వ్యక్తం చేశారు.స్వతంత్ర భారతదేశం చరిత్రలో ఆమె పాత్రను కొనియాడుతూ, ఆమె ఆదర్శాలను కొనసాగించాలన్నారు.ఆమె దేశం కోసం ప్రజల సౌకర్యార్థం 1969లో బ్యాంకులను జాతీయకరణ చేసి జాతికి అంకితం చేశారన్నారు. అదేవిధంగా జాతీయ ఆహార భద్రతను తీసుకువచ్చిన ఘనత ఆమెకే దక్కుతుందన్నారు.దేశ రక్షణ కోసం అణు భద్రతను తీసుకువచ్చిన ఆమె ధీర వనిత అన్నారు.దేశం కోసం ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమైనవి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్, అత్తాపూర్ డివిజన్ల అధ్యక్షురాలు ఝాన్సీరాణి,రమాదేవి,మహిళా కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# మునగనూర్ పరిధిలో "వరల్డ్ టాయిలెట్ డే"ఏర్పాటు

**చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రామ్ రెడ్డి**

**తుర్కయంజాల్,నవంబర్19(సూర్యరేఖ)**దతుర్కయంజాల్ మునిసిపాలిటీ మునగనూర్ 15వ వార్డు పరిధిలో వరల్డ్ టాయిలెట్ డేను మున్సిపాలిటీ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రామ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించటం జరిగింది.ఈ సంధర్భంగా చైర్ పర్సన్,మున్సిపాలిటీ సిబ్బంది పాత ఆటో,ఇతర వస్తువులతో తయారు చేసిన " స్త్రీ టాయిలెట్"ను ప్రారంభిచారు.ఈ సందర్భంగా మల్ రెడ్డి అనురాధ మాట్లాడుతూ...ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించాలని, బహిరంగ మల మూత్ర విసర్జనను నివారించాలని కోరారు.మహిళలను ఆత్మగౌరవంగా ఉంచటమే తమ లక్ష్యమన్నారు. మున్సిపాలిటీ పరిధిలో మరిన్ని స్త్రీ బయో టాయిలెట్లను త్వరలో ప్రారంభిస్తామని ఈ సంధర్భంగా అన్నారు.అనంతరం మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 107వ.జయంతి సంధర్భంగా వారి విగ్రహాలకు పూల మాల వేసి నివాళులర్పించారు .ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ అమరేందర్ రెడ్డి,మున్సిపాలిటీ వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లి హరిత ధన్ రాజ్ గౌడ్,కౌన్సిలర్ వేముల స్వాతి అమరేందర్ రెడ్డి,కో- ఆప్షన్ సభ్యులు నక్క సువర్ణ రాజు, దోమలపల్లి అంజయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.




## జిల్లాలో ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు.



**కామారెడ్డి,నవంబర్19( సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా మంగళవారం మాజీ ప్రధాని భారతదేశ తొలి మహిళ ప్రధానమంత్రి జన హృదయ నేత ఇందిరాగాంధీ జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కామారెడ్డి నియోజక వర్గం మాచారెడ్డి మండల కేంద్రంలో మాచారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయక్ ఆధ్వర్యంలో నిరుపేద రోగులకు ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం నౌసి లాల్ నాయక్ మాట్లాడుతూ...కామారెడ్డి నియోజకవర్గం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ నాయకత్వంలో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని ఆయన అన్నారు.కాంగ్రెస్ పార్టీతోని సుబ్బండవర్గాలకు న్యాయం జరుగుతుందని నౌసి ల్లాల్ నాయక్ అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రెండు లక్షల రుణమాఫీ జరిగిందని, ఆడపడుచులకు ఉచిత బస్సు ప్రయాణం,200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్, రూ.50 కే గ్యాస్ సిలిండర్, సన్న వడ్లకు బోనస్ రూ.500 వంటి సంక్షేమ పథకాలు ఒక కాంగ్రెస్ పార్టీతో సాధ్యమని నౌసిలాల్ నాయక్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు రామచంద్రం, ఎస్టీ సెల్ అధ్యక్షులు శంకర్ నాయక్, పోడు భూముల అధ్యక్షులు కొమురయ్య,రాజు నాయక్, ఎన్ఎస్ యు ఐ మండల అధ్యక్షులు బద్రి,వర్కింగ్ ప్రెసిడెంట్ సుబ్బునాయక్,గ్రామ అధ్యక్షులు భాస్కర్ గౌడ్, బన్సీ నాయక్,ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బట్ట దేవన్న, తిరుపతి నాయక్,రవి నాయక్, పూలరాజు, రవీందర్, బిక్షపతి, రాజు, మహేష్, భాస్కర్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు

## ఇందిరా గాంధీకి ఘన నివాళి..



**శివంపేట్, నవంబరు 19 (సూర్యరేఖ)** శివంపేట మండలంలోని చిన్నగొట్టిముక్కుల గ్రామంలో ఇందిరా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్,మంతూరి రమేష్, జంగం వెంకటేష్,నరసింహ చారి, రామచంద్రరావు, కర్రే రాములు, స్వామి, రాజు నాయక్, మాన్సింగ్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

**ఇబ్రహీంపట్నం,నవంబర్19(సూర్యరేఖ)**దస్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 107వ జయంతి సందర్భంగా మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో అధ్యక్ష కార్యదర్శులు భాషయ్య,రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...దేశం కోసం సర్వస్వం ధారపోసిన మహనీయురాలు,బ్యాంకుల జాతీయకరణ,20 సూత్రాల కార్యక్రమం లాంటి విప్లవాత్మక నిర్ణయాలతో దేశ ప్రగతికి,పేదల అభ్యున్నతికి మాజీ ప్రధాని ఇందిరాగాంధీ చేసిన కృషి ఎనలేనిదన్నారు.అనంతరం ఆరుట్ల ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పండ్ల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి,మండల అధ్యక్షులు రామ్ రెడ్డి,మాజీ ఎంపిటిసిలు శ్రీనివాస్,శ్రీకాంత్,గుడిమల్ల చంద్రయ్య కిసాన్ సేల్ అధ్యక్షులు బుగ్గరాములు,మాజీ సర్పంచ్ యాదయ్య,లక్ష్మణ్ నాయక్, నాయకులు బుగ్గ రాములు, కృష్ణ, రాజు, ఎల్లేష్, సురేష్,కాంతి కుమార్, అనిల్ రాజ్,లక్ష్మణ్,జంగి రెడ్డి,వస్పరి కుమార్, చెన్నమోని శంకర్,మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

**రామాయంపేట,నవంబర్19 (సూర్యరేఖ)**మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలో భారత ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ 107వ జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి పల్లె రాంచందర్ గౌడ్ మాట్లాడుతూ...ఇందిరాగాంధీ ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని అన్నారు.గరీభీ హటావో అనే నినాదంతో పాటు రాజా భరణములు రాజాస్తులను అందరికీ చెందే విధంగా ఆమె కృషి చేశారని పేర్కొన్నారు. బ్యాంకులను దేశంలో జాతీయంగా చేసి బలమైన శక్తిగా ఆమె పేరొందిందని అన్నారు. ఇందిరమ్మ పేద ప్రజలకు ఇళ్ల పట్టాలు అందజేసి గృహాలను నిర్మించిందని ఆయన వెల్లడించారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆమె ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు నడుచుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు విప్లవ కుమార్,జహీరోద్దీన్,బోట్ల బాబు, డాకి స్వామి,శంకరయ్య,మామిడి సిద్ధరాములు,సురేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



# బెల్లంపల్లి గంజాయి అక్రమంగా తరలిస్తున్న ఇద్దరి అరెస్టు



**బెల్లంపల్లి,నవంబర్19(సూర్యరేఖ)** బెల్లంపల్లి రైల్వే స్టేషన్ ముందు అక్రమంగా గంజాయిని తరలిస్తున్న ఎండి జీషాన్,బాకీ గౌతమ్ లను అరెస్టు చేసినట్లు టూ టౌన్ ఎస్ఐ మహేందర్ తెలిపారు.ముందస్తు సమాచారం మేరకు రైల్వే స్టేషన్ ఏరియాలో పోలీసులు మాటు వేసి వారిని పట్టుకున్నట్లు పేర్కొన్నారు.వారి వద్ద నుంచి 28 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో టూ టౌన్ ఎస్సై మహేందర్,పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర సర్వేతో అందరికీ సమన్యాయం..

**బీసీ కుల గణనతోనే సాధికారత సాధ్యం..**

**బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్**



**కొల్చారం,నవంబర్19(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇంటింటి సమగ్ర సర్వేతో అందరికీ సమన్యాయం జరుగుతుందని చందాయిపేట తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో పాల్గొన్న స్థానిక తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్ దంపతుల తో పంచాయతీ సెక్రెటరీ రాధిక వివరాలు అడగగా సమగ్ర సర్వేలో పాల్గొని వివరాలు చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ మాట్లాడుతూ.. మంగళవారం ఉదయం చంధాయిపేట గ్రామంలో ఇంటింటి సమగ్ర సర్వేలో బాగంగా చేపట్టిన సర్వే ద్వార బీసీ కుల గణనతోనే సాధికారత సాధ్యం అవుతుందని,బీసీలకు రిజర్వేషన్లు అమలు,చట్ట సభల్లో సముచిత స్థానం కల్పించేందుకు సరళీకృతం అవుతుందని పేర్కొన్నారు.ఎన్నో ఏళ్లుగా బీసీలు న్యాయం చేయాలని పోరాటాలు చేసిన ఫలితం లేకుండా పోయిందన్నారు.నేడు సిఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం మంచి జరగబోతుందని తెలిపారు.

## ఆయుష్ శాఖ యోగ శిక్షకుడిగా మద్దెల భరత్..



**రామాయంపేట,నవంబర్19(సూర్యరేఖ)** తెలంగాణ ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన యోగ శిక్షకుల ఎంపిక ప్రక్రియలో భాగంగా రామాయంపేట ప్రభుత్వ ఆయుర్వేద వైద్య శాలకు గానూ జాతీయస్థాయి యోగ ప్రదర్శనకారులు మద్దెల భరత్ ను యోగ శిక్షకునిగా నియమించారు.ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ...శాఖాపరమైన ఆదేశాలనుసారం యోగ విద్యను ప్రజలకు మరింత చేరువ చేయనున్నట్లు తెలిపారు.ఇందులో భాగంగా ప్రతిరోజు ఉదయం తరగతులను నిర్వహించనున్నట్లు తెలిపారు.ప్రభుత్వం యోగ విద్య విశిష్టతను గుర్తించి శిక్షకులను నియమించడం గొప్ప విషయం అన్నారు.

## ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని

**ఆర్డీఓ బీఆర్ఎస్ నాయకులు సబ్బని అరుణ్ కుమార్ వినతి..**



**బెల్లంపల్లి,నవంబర్19 (సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలోని 2వ వార్డు ఇందిరమ్మ కాలనీకి చెందిన అంగన్వాడీ సెంటర్ స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపడుతన్న వారిపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు సబ్బని అరుణ్ కుమార్ ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో 2వ వార్డు ప్రజలు,టౌన్ యూత్ ప్రెసిడెంట్ సబ్బాని అరుణ్,రంగా మహేష్,తోటపల్లి శ్రీనివాస్,పద్మ కళావతి జమున,షబానా,తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభించిన మర్రి నిరంజన్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం,నవంబర్19(సూర్యరేఖ)** ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని కొంగరకలాన్ ఏడవ వార్డులో రూ.25 లక్షలతో సీసీ రోడ్డు పనులను మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ...ముఖ్యంగా ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పని చేయాలని సూచించారు.మున్సిపాలిటీలో పెండింగ్ పనులను త్వరలో పూర్తి చేస్తామన్నారు.అభివృద్ధి సంక్షేమే లక్షంగా ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నీళ్ల దాస్ గౌడ్,నీళ్ల శ్రీకాంత్,చిత్తాపురం యాదయ్య,చిలుకల రవీందర్,నీళ్ల బాలరాజ్,కాకి గణేష్,చింతాకుల యాదయ్య,మాజీ ఉప సర్పంచ్ రమేష్,గ్రామ పెద్దలు,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఝాన్సీ లక్ష్మీబాయి స్మరణలో సాయి భోజన్




**బెల్లంపల్లి,నవంబర్19(సూర్యరేఖ)**ఁభారత స్వాతంత్ర్య సమరయోధురాలు,వీర మహిళ ఝాన్సీ లక్ష్మీబాయి నేటి మహిళలకు ఆదర్శనీయురాలని సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు,ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్,రాజేశ్వరిలు అన్నారు. ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారు అన్నదానం నిర్వహించారు.బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మధ్యాహ్నం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ ఆర్థిక సహకారంతో గర్భిణులకు బాలింతలకు,డయాలసిస్ రోగులకు,అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్,రాజేశ్వరిలు తెలిపారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని, గర్భిణీలు, బాలింతలు,రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి,ధాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ఝాన్సీ లక్ష్మీబాయి చూపిన వీరత్వం మహిళ లోకానికే కాక యావత్ భారతావనికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని భాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్ రాజేశ్వరి అన్నారు.ఝాన్సీని పరిపాలించిన లక్ష్మీబాయి ఒంటి చేత్తో అద్భుత పరిపాలన అందించారని గుర్తు చేసుకున్నారు. ఇలాంటి మహనీయుల స్మరణలో అన్నదానం చేయడం ఆనందంగా ఉందని అన్నారు.ట్రస్ట్ ద్వారా ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దామని, అన్నదానంతో తృప్తి పరుద్దామని ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్,రాజేశ్వరి పిలుపునిచ్చారు.సేవే లక్ష్యం,సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని,మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య,త్రయాక్షర్ తెలిపారు. ఈ సేవా కార్యక్రమంలో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు జేరిపోతుల చంద్రకళ,సేవకులు ఈగురపు భాస్కర్, పోతురాజుల తిరుపతి,కాడపాక మహేందర్ ఆరుట్ల మౌనిక తదితరులు పాల్గొన్నారు. బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 సంప్రదించాలని కోరారు.

## నార్మ్‌లో ఏటీఏఆర్ఐల పరిశోధన సలహా కమిటీ సమావేశం..




**రాజేంద్రనగర్,నవంబర్19** ఏటీఏఆర్ఐల పరిశోధన సలహా కమిటీ అగ్రికల్చరల్ టెక్నాలజీ అప్లికేషన్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్స్ సమావేశం మంగళవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని నార్మ్‌లో జరిగింది.ఏటీఏఆర్ఐలలో తదుపరి 2 సంవత్సరాలకు కొత్త పరిశోధన ప్రతిపాదనలు,ప్రాజెక్ట్ ప్లానింగ్,అమలు గురించి చర్చించడానికి ఈ సమావేశంను నిర్వహించారు.దాదాపు 24 మంది డైరెక్టర్లు,11 మంది ఏటీఏఆర్ఐల ప్రిన్సిపల్ సైంటిస్టులు,ఇద్దరు వైస్ ఛాన్సలర్లు,ఇతర ముఖ్యమైన వాటాదారులు సంప్రదింపులు జరుపుతున్నారు.దేశంలోని 732 కెవికెల డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్,రైతులకు పర్యావరణ వ్యవస్థ సేవలు,వాతావరణ స్థితిస్థాపకత కోసం వ్యూహాలు,నూనెగింజలపై క్లస్టర్ ఎఫ్ఎల్‌డిలు,ఎఫ్‌పిఓల ప్రభావ అంచనా మొదలైన అధునాతన కాన్సెప్ట్‌లపై నెట్‌వర్క్ ప్రాజెక్టులపై సమావేశంలో చర్చించినట్లు సమాచారం.

## ఇందిరమ్మ రాజ్యంలో ఇందిరాగాంధీనే మరిచారా.!

**ఇందిరాగాంధీ జయంతి వేడుకల్లో బుద్వేల్ ఫిల్టర్ వద్ద విగ్రహానికి నివాళులర్పించని నేతలు..**

**కాంగ్రెస్ నేతల తీరుపై మండిపడుతున్న ప్రజలు**



**రాజేంద్రనగర్,నవంబర్19**

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ఇందిరమ్మ జయంతి వేడుకలనే కాంగ్రెస్ నాయకులు మరిచారు.అసలే రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన కొనసాగుతుండటం, రాజేంద్రనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ఉన్నప్పటికీ ఇందిరమ్మ విగ్రహానికి మరిచిపోయారంటూ ప్రజలు విమర్శిస్తున్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ఇందిరా గాంధీ జయంతినే మరిచారంటూ పలువురు దుయ్యబడుతున్నారు.రాజేంద్రనగర్ నియోకవర్గ పరిధిలోని బుద్వేల్ ఫిల్టర్ బెడ్స్ వద్ద గల స్వర్గీయ ఇందిరా గాంధీ విగ్రహం ఉన్నప్పటికీ ఇందిరాగాంధీ జయంతి వేడుకలకు కనీసం ఏర్పాట్లు చేయడం,నివాళులర్పించడంలాంటి కార్యక్రమాలను నిర్వహించలేదు. గతంలో ఈ విగ్రహం వద్ద ఇందిరాగాంధీ వర్థంతి,జయంతి వేడుకలను నిర్వహించినప్పటికీ ఈ సారి నిర్వహించకపోవడం ఏంటనే సందేహాన్ని ప్రజలు వ్యక్తం చేస్తుండటం గమనార్హం..

## శంకర్ పల్లి మున్సిపల్లో ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

**పాల్గొన్న మాజీ సర్పంచ్ బిస్సొల్ల శ్రీధర్**



**శంకర్ పల్లి,నవంబర్19(సూర్యరేఖ)** మాజీ ప్రధానమంత్రి ఉక్కు మహిళ అయినటువంటి ఇందిరా గాంధీ నేటి యువతకు ఆదర్శనీయురాలని శంకర్పల్లి మాజీ సర్పంచ్ బి సోలార్ శ్రీధర్ అన్నారు.శంకర్ పల్లి మున్సిపల్ కేంద్రంలో మాజీ ప్రధానమంత్రి ఉక్కు మహిళ అయిన ఇందిరా గాంధీ జయంతిని శంకర్ పల్లి మాజీ సర్పంచ్ బి సోలార్ శ్రీధర్ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ.. భారతదేశానికి ఓ మహిళగా ఎంతో సేవలందించిన ఇందిరాగాంధీ జయంతిని జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని ఆయన తెలి పారు.శంకరపల్లి పరిసర ప్రాంతాలలో ఉన్న ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ, బీడీఎల్,ఆయుధ కర్మాగా రాలను స్థాపించిన ఇందిరాగాంధీని ఆయన ఎంతో గొప్ప వ్యక్తిగా కొనియాడారు. స్థానికంగా ఉన్న ఈ ఆయుధ కర్మాగారాలలో లక్షలలో జీతాలు వస్తున్నందున మాజీ ప్రధాని అయిన ఇందిరాగాంధీని స్మరించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఆమెను స్మరించుకున్నారు.

## మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులుగా ఆకుల శ్రీనివాస్



**కామారెడ్డి,నవంబర్19(సూర్యరేఖ)**

కామారెడ్డి జిల్లా మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులుగా ఆకుల శ్రీనివాస్ ఎన్నికయ్యారు.మంగళవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్నూరు కాపు సంఘ భవనంలో ఎన్నికలు జరగగా ఆకుల శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.అనంతరం నూతన కమిటీతో ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ మేరకు కాసుల బాలరాజు మాట్లాడుతూ. కామారెడ్డి జిల్లా మున్నూరు కాపు సంఘం నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.నూతన అధ్యక్షులు మున్నూరు కాపుల సంక్షేమం కోసం పనిచేయాలని ఆయన సూచించారు.మున్నూరు కాపు కులస్తులకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని అన్నారు.మున్నూరు కాపులు రాజకీయాల్లో రాణించి మున్ముందు మరిన్ని పదవులలో కుల బాంధవులు ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారిగా నీలం లింగం వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు ప్రతినిధులు ఆకుల భరత్ కుమార్,నీలం చిన్న రాజులు,ఆకుల గోపి,ఎన్ మల్లేష్ తోపాటు కామారెడ్డి జిల్లా వివిధ మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## నేటి నుంచి శ్రీ కాలభైరవ స్వామి జన్మదిన వేడుకలు



**కామారెడ్డి,నవంబర్19(సూర్యరేఖ)**

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం రామారెడ్డి మండలం రామారెడ్డి ఇసనపల్లె గ్రామంలో కొలువైన శ్రీ కాలభైరవ స్వామి జన్మదిన వేడుకలు బుధవారం నుంచి నాలుగు రోజులపాటు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా కార్యానిర్వాహన అధికారి ప్రభు మాట్లాడుతూ..ఈ నెల 20 వ తేదీన ఉదయం 6 గంటలకు గణపతి పూజ,పుణ్యా వచకం, రుద్వీర్ కరణం,కంకణ ధారణ, సంతత దరాభిషేకంతో ప్రారంభం కానున్నాయన్నారు.21 న బద్ది పోచమ్మకు బోనాలు,22న సాయంత్రం 6 గంటలకు లక్ష దీపార్చన, 23న స్వామివారి డోలారోహణం అన్నదానం, సాయంత్రం 5 గంటలకు ఎడ్లబండ్ల ఊరేగింపు, రాత్రి రథోత్సవం జరగనున్నాయన్నారు.24 న అగ్నిగుండం నిర్వహించనున్నారని వివరించారు.స్వామివారి జన్మదినం వేడుకలకు ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్మోహన్ రావు ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారని విశిష్ట అతిథిగా జహీరాబాద్ పార్లమెంటు సభ్యులు సురేష్ షెట్కార్ హాజరవుతారని ఆయన వివరించారు.

## శంకర్ పల్లి మాజీ ఎంపీటీసీ బొమ్మన్న గారి కృష్ణ మొదటి వర్ధంతి

**పెద్ద సంఖ్యలో పాల్గొని నివాళులర్పించిన ప్రముఖులు**




**శంకర్ పల్లి,నవంబర్19(సూర్యరేఖ)** శంకర్ పల్లి మాజీ ఎంపీటీసీ,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కురుమ సంఘం మాజీ సెక్రెటరీ,శంకర్ పల్లి మహాత్మ జ్యోతిరావు పూలే వ్యవస్థాపక అధ్యక్షులు, శంకర్ పల్లి మండల బీసీ ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు,ఎన్టీపీసీ భూ బాధితుల సంఘం అధ్యక్షులు,పటాన్‌చెరు వెంకటకృష్ణ, కాంటా వెజిటబుల్ మార్కెట్ అధినేత,బొమ్మన గారి కృష్ణ ప్రథమ వర్ధంతిని కుటుంబ సభ్యులు శంకర్ పల్లిలోని మనీ గార్డెన్ లో నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ..క్రమశిక్షణ ఊపిరిగా,కష్టమే ఇష్టంగా నిరాడంబతరమే ఆలంబనగా చెరగని నవ్వుతూ ఎల్లప్పుడూ ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ ఎల్లప్పుడూ సమాజ హితం కోసం పరితపిస్తూ అందరి హృదయలలో మంచి పేరు సంపాదించుకున్న దివంగత బొమ్మను గారి కృష్ణ సేవలు మరువలేనివన్నారు. ఆయన భౌతికంగా దూరమైన నేటితో ఒక సంవత్సరం గడిచినప్పటికీ ఆయన మధుర స్మృతులు మా మదిలో ఎల్లప్పుడూ మెదులుతూనే ఉంటాయని ప్రముఖ వక్తలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ..తమ కుటుంబం పెద్దదిక్కు అయిన బొమ్మనగారి కృష్ణ భౌతికంగా లేకున్నా కానీ ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచినందుకు తాము ఎంతో సంతోషిస్తున్నామని అన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్క పేద ప్రజలకు ఎలాంటి సహాయం కావాలన్నా నేనున్నానని ముందుండే వ్యక్తి బొమ్మనగారి కృష్ణ అని వారు వివరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్,విజయలక్ష్మి,వైస్ చైర్మన్ భానూరి వెంకట్రాంరెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉదయ మోహన్ రెడ్డి,ఇతర పార్టీల నేతలు,కుటుంబ సభ్యులు జైపాల్ యాదవ్,వీరేశం యాదవ్, పాండు యాదవ్,విట్టల్ యాదవ్, ప్రభు యాదవ్,కుమారులు అజయ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## 25 న బీసీల సమరభేరి



**కామారెడ్డి,నవంబర్19(సూర్యరేఖ)** ఈ నెల 25న ఛలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు చింతల శంకర్ అన్నారు.బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో హైదరాబాద్ రవీంద్రభారతిలో బీసీల సమరభేరి సభ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.కామారెడ్డి జిల్లా కేంద్రంలో బీసీల సమరభేరి కరపత్రాలను ఆవిష్కరించారు.కామారెడ్డి జిల్లా నుంచి బీసీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని బీసీల సమరభేరి విజయవంతం చేయాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేశం,ప్రధాన కార్యదర్శి నందగోపాల్,బీసీ రక్షక దళ చైర్మన్ ఉదయకుమార్, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు చింతల శంకర్ నేత,మంజుల బొమ్మెర రాజయ్య, రాజుతో పాటు సంగయ్య,గుణధీర్,రాజు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరో వార్డులో ఇంటింటి కులగణన సర్వేను పరిశీలించిన కౌన్సిలర్ దేమే యాదగిరి



**రామాయంపేట,నవంబర్19(సూర్యరేఖ)** రామాయంపేట మున్సిపాలిటీ 6 వ వార్డులో జరుగుతున్న కులగణన ఇంటింటి సర్వేను పరిశీలించి,ప్రతి ఒక్కరూ సర్వే వివరాలు ఎన్యుమరేటర్ కు అన్ని వివరాలు అందించాలని కౌన్సిలర్ దేమే యాదగిరి కోరారు.ఎవ్వరూ భయపడాల్సిన అవసరం లేదని,ప్రతి ఒక్కరూ పూర్తి వివరాలు ఎన్యుమరేటర్లకు అందించి సహకరించాలని సూచించారు.మంగళవారం వార్డు పరిధిలో చేపట్టిన సర్వేను ఆయన పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నిర్ణయాన్ని అందరూ ఉపయోగించుకోవాలని,సమగ్రంగా అన్ని వివరాలను అందించాలని తెలిపారు.ఈ సర్వే రాబోయే రోజుల్లో ఎంతో ఉపయోగకరమని అన్నారు.వివరాలన్నీ ప్రభుత్వం వద్ద గోప్యంగా ఉంచబడతాయని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్యుమరేటర్ మొబిన్,యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ నాటికి ప్రతి రైతుకు రుణమాఫీ

**ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావు**

**కామారెడ్డి,నవంబర్19(సూర్యరేఖ)** డిసెంబర్ చివరి నాటికి ప్రతి ఒక్క రైతుకు రూ.రెండు లక్షల రుణమాఫీ వర్తింపజేస్తామని జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మికాంతారావు అన్నారు. కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం పిట్లం మండల మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణస్వీకారానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. జుక్కల్ నియోజక వర్గంలో రైతులు పండించిన ధాన్యాన్ని నిల్వ చేసుకోవడానికి లక్ష మెట్రిక్ టన్నుల గోదాములు అవసరమని ఈ విషయమై గిడ్డంగుల వ్యవసాయ శాఖ మంత్రితో మాట్లాడడంతో సానుకూలంగా స్పందించారని అన్నారు. త్వరలోనే లక్ష మెట్రిక్ టన్నుల గోదాముల నిర్మాణానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని,ఈ ప్రభుత్వంలో ప్రజలే పాలకులని,రైతులే రాజులని,రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే అన్నారు. నూతనంగా మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన చీకోటి మనోజ్ కుమార్,వైస్ చైర్మన్ కృష్ణారెడ్డిని, పాలకవర్గాన్ని ఎమ్మెల్యే అభినందించారు.రైతుల సంక్షేమానికి అందరూ కృషి చేయాలని,ఎల్లప్పుడూ రైతులకు విధేయతగా ఉండాలని వారికి సూచించారు.అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కైలాస శ్రీనివాసరావు మాట్లాడుతూ. రైతుల కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని అందులో భాగంగానే సన్నవడ్లకు రూ.500 రూపాయలు బోనస్ ఇస్తుందనన్నారు. త్వరలోనే రైతు భరోసా డబ్బులు రైతులకు ప్రభుత్వం అందజేస్తుందని కైలాస్ శ్రీనివాసరావు అన్నారు.ఈ కార్యక్రమంలో పిట్లం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హనుమాన్లు,అడిగేట్ రామ్ రెడ్డి,నిజాంసాగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్,మాజీ సొసైటీ చైర్మన్ మోహన్ రెడ్డి,శాపాంతం రెడ్డి, శ్రీనివాసరెడ్డితోపాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## మరో రియల్ మోసం

**హైదరాబాద్ :** హైదరాబాద్ లో మరో భారీ మోసం వెలుగు చూసింది. ప్రీ లాంచ్ పేరుతో ఒక సంస్థ బాధితులను నట్టేట ముంచేసింది. కొంపల్లిలో వెంచర్ పేరుతో బాధితుల నుంచి భారీగా డబ్బులు వసూలు చేసింది భారతి బిల్డర్స్ అనే సంస్థ. ఆపై ల్యాండ్ ను వారి పేరున రిజిస్ట్రేషన్ చేయకుండా కాలయాపన చేస్తోంది. సుమారు 450 మంది నుంచి 200 కోట్ల రూపాయలు వసూలు చేసింది. బాధితుల తమ డబ్బు తమకు తిరిగివ్వాలని డిమాండ్ చేస్తున్నారు. భారతి బిల్డర్స్ ఫైనాన్షియర్ సునీల్ అహుజ నివాసం ముందు బాధితులు ఆందోళనకు దిగారు. తమకు న్యాయం చేయాలని కోరారు.హైదరాబాద్ నగరంలో మరొక ప్రీ లాంచ్ మోసం వెలుగులోకి వచ్చింది. కొంపల్లిలోని భారతి బిల్డర్స్ బాధితులంతా పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. లోటస్ పాండ్ లోని కొంపల్లి వెంచర్స్ భారతి బిల్డర్స్ ఫైనాన్షియర్ సునీల్ అహుజ ఇంటి ముందు ఆందోళన నిర్వహించారు. గడిచిన కొన్నిరోజులుగా కొంపల్లిలోని ప్రైమ్ ఏరియాలో ఆరున్నర ఎకరాల విస్తీర్ణంలో భారతి బిల్డర్స్ ల్యాండ్ కొనుగోలు కోసం సుమారుగా 450 మంది కస్టమర్ల నుంచి డబ్బులు వసూలు చేసింది. ఒక్కొక్కరి దగ్గరి నుంచి సుమారుగా 40 నుంచి 50 లక్షల రూపాయల వరకు డబ్బు చెల్లించుకుంది.ల్యాండ్ రిజిస్ట్రేషన్ మాత్రం వారి పేరుతో చేయలేదు. దీనికి సంబంధించి బాధితులు తమ డబ్బు తమకు తిరిగివ్వాలని డిమాండ్ చేస్తున్నారు. అనేకమార్లు వారి చుట్టూ తిరిగినా ఫలితం లేకపోయిందని వాపోయారు. దీంతో పాటు కస్టమర్ల పేరుతో కొనుగోలు చేసిన ల్యాండ్ ను భారతి బిల్డర్స్ వారు మరొక దగ్గరి తనఖా పెట్టి పెద్ద మొత్తంలో డబ్బు తీసుకున్నట్లు వారికి తెలిసింది.దాంతో తాము మోసపోయామని తెలుసుకున్న బాధితులు లబోదిబోమన్నారు. దీనిపై స్థానిక పోలీస్ స్టేసన్ లో ఫిర్యాదు చేశారు. సైబరాబాద్ సీసీఎస్ లోనూ ఫిర్యాదు చేశారు. రెండేళ్లు కావొస్తున్నా డబ్బులు తిరిగి ఇవ్వడం లేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఉదయం పెద్ద సంఖ్యలో బిల్డర్ ఇంటి వద్దకు చేరుకుని ఆందోళనకు దిగారు.

## దేశీయ విమాన రంగంలో సరికొత్త రికార్డు

దేశీయ విమాన రంగ చరిత్రలో తొలిసారి సరికొత్త రికార్డ్ సృష్టించింది. ఆదివారం ఒక్కరోజే 5 లక్షల మందికిపైగా ప్రయాణికులు ప్రయాణాలు చేశారు. ఒకే రోజులో 5 లక్షల మార్కు దాటడం ఇదే తొలిసారి కావడం విశేషం.దేశ వ్యాప్తంగా పండుగలు, పెళ్లిళ్ల సీజన్‌లు ఉండడంతో ఒక్కసారిగా ఈ డిమాండ్ పెరిగినట్లుగా తెలుస్తోంది. ఆదివారం దాదాపు 90 శాతం ఆక్యుపెన్సీ కంటే ఎక్కువ ఉందని నిపుణులు చెబుతున్నారు. దాదాపు అన్ని ఎయిర్ సంస్థలు కూడా ఫుల్ ఆక్యుపెన్సీతో నడిచినట్లుగా తెలుస్తోంది. శీతాకాలం ఈ విధంగా ప్రయాణం చేయడం ఇదే తొలిసారి అని ప్రముఖ ట్రావెల్ పోర్టల్ క్లియర్ ట్రిప్ వైస్ ప్రెసిడెంట్ గౌరవ్ పట్వారీ తెలిపారు. గతేడాది కంటే ఎక్కువగా ఈ శీతాకాలం ప్రయాణికుల సంఖ్య పెరిగిందని చెప్పుకొచ్చారు. పౌర విమానయాన మంత్రిత్వ శాఖ తాజా సమాచారం ప్రకారం 5, 05, 412 మంది ఆదివారం (నవంబర్ 17) ప్రయాణం చేసినట్లు పేర్కొంది. దాదాపు 3, 173 విమాన సర్వీసులు నడిచినట్లుగా తెలిపింది. మరోవైపు వివిధ కారణాల వల్ల ఆదివారం విమానాల సమయపాలన ప్రభావితం అయినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఆదివారం ఇండిగో ఓటీపీ 74.2 శాతంగా ఉండగా.. అలయన్స్ ఎయిర్ 71%, ఆకాశ ఎయిర్ 67.6%, స్పైస్‌జెట్ 66.1%, ఎయిరిండియా 57.1% శాతంగా ఉంది. అక్టోబర్ 27 నుంచి 2024 మార్చి 29 వరకు వింటర్ సీజన్ కొనసాగుతుంది.

# 44.2 వేల ఇళ్లలో సర్వే పూర్తి

**రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో 52 శాతం పూర్తయిన ఇంటింటి కుటుంబ సర్వే..**

**గడువులోగా సర్వే పూర్తి చేస్తాం..**

**సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె.రవికుమార్**



**రాజేంద్రనగర్,నవంబర్ 19** రాష్ట్ర ప్రభుత్వం పటిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే రాజేంద్రనగర్ సర్కిల్ వ్యాప్తంగా ముమ్మరంగా కొనసాగుతోంది. సోమవారం నాటికి 82 శాతం పూర్తయింది.ఈనెల ఆరవ తేదీన సర్వే ప్రారంభం కాగా..తొలి మూడు రోజులు ఇల్లు గుర్తింపు, స్టికర్లు అంటించే కార్యక్రమం నిర్వహించారు. 9వ తేదీ నుంచి కుటుంబాల వివరాలు సేకరించి నమోదు చేసే ప్రక్రియ ప్రారంభించారు. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ఇప్పటి (సోమవారం) వరకూ 85 వేల నివాసాలలో సర్వే పూర్తి చేయాల్సి ఉండగా,44,200 నివాసాలలో పూర్తయింది.ఈ సర్వేలో 650 ఎన్యూమరేటర్లు, 60 పర్యవేక్షకులు పాల్గొంటున్నారు.కాగా సర్వే తప్పులు లేకుండా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె.రవికుమార్ ఆధ్వర్యం లో నోడల్ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి సమర్ధవంతంగా సర్వే జరిగేందుకు కృషి చేస్తున్నారు. ఎన్యూమరేటర్లు ప్రభుత్వం నిర్దేశించిన ఫారాలు పూరించడంతో పాటు నిర్దేశించిన కోడింగ్ ప్రక్రియను మానిటరింగ్ అధికారులు నోడల్ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి పరిశీలిస్తున్నారు. ప్రతిరోజు ఎన్యూమరేటర్లతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుంది.ప్రతిరోజూ సర్వే పూర్తైన తర్వాత మెటీరియల్‌ను సూపర్‌వైజర్ల ద్వారా కార్యాలయాలకు చేరవేసి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఉన్నతాధికారులు సూచించారు. ప్రతిరోజు ఉదయం ఎనిమిది గంటల లోపు పర్యవేక్షకులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ఎన్యూమరేటర్లను సర్వే పూర్తిచేసే విధంగా ప్రోత్సహించాలని డిప్యూటీ కమిషనర్ కె.రవికుమార్ సూచించారు. ప్రతిరోజు 15 మంది కుటుంబాలను కలిసి సర్వే పూర్తిచేసే విధంగా కృషి చేయాలని పరిశీలకులకు దిశ నిర్దేశం అధికారులు చేస్తున్నారు. గడువులోపు అనుకున్న లక్ష్యం పూర్తి చేసే విధంగా పనిచేయాలని అధికారులు ఎప్పటికప్పుడు సూచనలు చేయడం జరుగుతుంది.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



**రాజేంద్రనగర్,బండ్లగూడ/శంషాబాద్,నవంబర్ 19**దరాజేంద్రనగర్,బండ్లగూడ,శంషాబాద్ ప్రాంతాలలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం బుధవారం సరఫరాల అంతరాయం ఉంటుందని ఆయా సెక్షన్ల అసిస్టెంట్ ఇంజనీర్లు తెలిపారు. రాజేంద్రనగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని ఉప్పరపల్లి ఇండోర్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో గల ప్రాంతాలలో చెట్ల కొమ్మలను తొలగించటానికి మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సన్ రైస్ విల్లాస్,సన్రైస్ హోమ్స్ ప్రాంతాలు,రాజేంద్రనగర్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 10:00 నుండి సాయంత్రం 5 గంటల వరకు ఫోర్ట్ వ్యూ కాలనీ,గోల్డెన్ హైట్స్ కాలనీ, సత్సంగ్ విహార్,జన చైతన్య ఫేస్ -1 ,2 ,3, 4, ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ దుర్గాప్రసాద్ తెలిపారు.ఈ విద్యుత్ సరఫరా అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

**హిమాయత్ సాగర్ విద్యుత్ సెక్షన్ లో..**

హిమాయత్ సాగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో ఇబ్రహీం భాగ్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని ప్రాంతాలైన హిరాకాలని,సన్ సిటీ ప్రధాన రహదారి,సివైఆర్ కన్వెన్షన్,భాగ్యనగర్ ఓల్డ్ కాలనీ,కపిల్ నగర్ ప్రాంతాలు,ఇబ్రహీంభాగు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని ప్రాంతాలైన పిఅండ్ టీ కాలనీ,స్పెషల్ బ్లాక్స్,ఏబిసిడి,విశ్వాస నగర్,మ్యాపులే టౌన్-1 ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు,జన్నారం విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జన్నారం డబుల్ బెడ్రూమ్స్,ఎల్ అండ్ టి కన్స్ట్రక్షన్,ఎల్ అండ్ టి లేబర్ క్వార్టర్స్, ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని హిమాయత్ సాగర్ విద్యుత్ సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ బి.అమర్ సింగ్ తెలిపారు.

**శంషాబాద్ లో..**

శంషాబాద్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని నర్కూడ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో బుధవారం ఉదయం పదిగంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు చెట్ల కొమ్మలను తొలగించడానికి విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ షేక్ భాషా తెలిపారు.ఈ సబ్ స్టేషన్ పరిధిలోని నర్కూడ,కవ్వ గూడ, అమ్మపల్లి,చౌదర్ గూడ,వర్ధమాన్ ఇంజనీరింగ్ కళాశాల, సుల్తాన్ పల్లి, బ్యూటీ గ్రీన్ కాచారం,మజీద్ గడ్డ, సదరన్, పద్మావతి ఫంక్షన్ హాల్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ షేక్ భాషా తెలిపారు.విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

## రెడిమిక్స్ ప్లాంట్ తొలగింపుకు చర్యలు తీసుకోవాలి..

**అందె లక్ష్మణ్‌రావు,షేక్ మొహమ్మద్ ఆరీఫ్, ఉపేంద్రనాథ్‌రెడ్డిలు**

**రాజేంద్రనగర్,నవంబర్19** మణికొండ మున్సిపల్ పరిధిలోని మైహోమ్ అవతార్,హాల్ మార్క్ విసీనియాలో రెడిమిక్స్ వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ది సిటిజన్స్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్ రావు,ప్రధాన కార్యదర్శి షేక్ ఆరీఫ్ మొహమ్మద్,ఉప కార్యదర్శి బొమ్ము ఉపేంద్రనాద్ రెడ్డిలు మండిపడ్డారు.దాదాపు 15 వేల మంది జనాభా గల గృహ సముదాయాల ప్రక్కనే క్యాప్టివ్ రెడిమిక్స్ ప్లాంట్ నెలకొల్పి కాలుష్యం వెదజల్లుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రధానంగా పిల్లలు,వృద్ధులు కాలుష్య తీవ్రతతో అస్వస్థతకు గురవుతున్నారని అన్నారు.ఈ మేరకు వారు మాట్లాడుతూ...ఈ రెడిమిక్స్ అంశంపై పలు మార్లు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ వారికి, ప్రజా ప్రతినిధులకు ఫిర్యాదులు చేసినా నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు.దీంతో స్థానికంగా ప్రజలు తీవ్ర అనారోగ్య సమస్యలతో పాటు ప్రమాదాల భారీన పడుతున్నారని తెలిపారు.ఈ సమస్యకు శాశ్వత పరిష్కారానికి అధికారులు,ప్రజా ప్రతినిధులు చొరవ చూపడం లేదని,తమకు న్యాయం జరగడం లేదని వాపోయారు.పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అనుమతులకు వ్యతిరేకంగా చుట్టు పక్కల ఉండే ప్రజానీకానికి ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. రెడీమిక్స్ ప్లాంట్ నడపడం సరికాదని భారత సర్వోత్తమ న్యాయస్థానం తీర్పుల రూపంలో ఈ చర్యలను రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి చర్యలను తీసుకోవాలని,సమస్య తీవ్రతను బోర్డుకు ఫిర్యాదు చేయగా అందుకు నిపుణుల కమిటీ ఫిర్యాదును స్వీకరించి పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు 8 నవంబర్ 2024 రోజున ఇరుపక్కలా వాదనలు విని పరిష్కార మార్గం తెలుపుతామని తెలిపారన్నారు.ఈ అంశంపై కాలుష్య నియంత్రణ మండలి అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## ఆడ తోడు కోసం... వందల కిలోమీటర్ల నడక

అదిలాబాద్: మనుషులకే కాదు జంతువులకు కూడా ఇష్టాలుంటాయి, ప్రేమలుంటాయి, కోరికలూ ఉంటాయి. అదేదో సినిమాలో సుకుమార్ చెప్పినట్టు.. నిద్ర, ఆకలి, శృంగారం అనేవి మనుషులతో పాటు జంతువులకూ ఉంటాయి.అసలే అతి పెద్ద పులి. పైగా వయసు మీద ఉంది. హార్మోన్లు యుద్ధం చేస్తుంటే కోరికలతో రగిలిపోయింది. ఆడ తోడు కోసం వెతికింది. ఎక్కడ కూడా అడగాలి కనిపించలేదు. తన ఉన్న అడవిలో 1:3 అన్నట్టుగా ఒక్కో ఆడ పులికి మూడు మగ పులుల కాంపిటీషన్ ఉంది. వాటి బలం ముందు ఇది పెద్దగా ఆనదు. దీంతో కాళ్లకు పని చెప్పింది. తాను ఇన్నాళ్లుగా ఉన్న మహారాష్ట్ర అడవిని దాటింది. ఎదురొచ్చిన వాగులను దాటింది.అడ్డంగా ఉన్న బొగ్గు గనులను దాటింది తెలంగాణలోకి ఎంట్రీ ఇచ్చింది.. ఆదిలాబాద్ జిల్లాలోని మహబూబ్ ఘాట్ నుంచి నిర్మల్ జిల్లా పరిధిలోని అడవుల్లోకి వెళ్ళింది. అక్కడ అధికారులు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలలో ఆ పులి కదలికలు కనిపించాయి. అయితే ఆ పులి పేరు జానీ అని..కొంత కాలంగా అది ఆడ తోడు కోసం తిరుగుతోందని అటవీ శాఖ అధికారుల పరిశీలనలో తేలింది. జానీ మాత్రమే కాకుండా ఎస్ 12 అనే పేరు గల పులి కూడా ఇలానే తిరుగుతోందని అటవీశాఖ అధికారులు వివరించారు. ముఖ్యంగా జానీ కొంతకాలంగా ఆదిలాబాద్ అడవుల్లోకి రావడం మహారాష్ట్ర వెళ్ళిపోవడం.. మళ్లీ అక్కడి నుంచి ఆదిలాబాద్ అడవుల్లోకి ఎంట్రీ ఇవ్వడం వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఇలా ఏకంగా 500 కిలోమీటర్లు ఆ పులి నడిచింది.జానీకి ఆడ తోడు దొరకకపోవడంతో ఎట్టకేలకు అది మహారాష్ట్ర సరిహద్దుకు వంద మీటర్ల దూరంలో ఉన్నఅప్పారావుపేట బీట్ పరిధిలోని కవ్వాల్ పులుల సంరక్షణ కేంద్రం పరిధిలోకి వచ్చే పెంబి అడవుల్లోకి వెళ్లిపోయింది. స్థానికంగా ఉన్న రైతులు జానీ పాదముద్రలు చూసి అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. దీంతో అటవీశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. పెంబి తండ భీమన్న చెరువు ప్రాంతంలో పెద్దపులి పాదముద్రలు గుర్తించిన అధికారులు ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేశారు.. జానీ పాదముద్రలు నిర్మల్ జిల్లా కుంటాలమండలం లోని అటవీ ప్రాంతంలో.. మహారాష్ట్రకు సరిహద్దున 100 మీటర్ల దూరంలో అప్పారావుపేట బీట్ పరిధిలో జానీ ఆనవాళ్లు కనిపించాయి. అయితే ఈ సమాచారాన్ని తెలంగాణ అటవీశాఖ అధికారులు మహారాష్ట్ర అటవీశాఖ అధికారులకు అందించారు.. అయితే సారంగాపూర్ మండలం మహబూబ్ ఘాట్ వద్ద పెద్దపులి కనిపించింది.. అదే మార్గంలో కవ్వాల్ పులుల సంరక్షణ కేంద్రంలోకి వెళ్లిపోయిందని అధికారులు ప్రకటించారు.అయితే కవ్వాల్ ప్రాంతంలో ఆడపులులు ఎక్కువగా ఉంటాయి. అయితే ఇక్కడ ఉన్న మగ పులులు జానీకి అంత అవకాశం ఇస్తాయా? అనేది అనుమానమేనని అటవీశాఖ అధికారులు అంటున్నారు. ఒకవేళ అదే జరిగితే జానీ మళ్లీ మహారాష్ట్ర అడవిలోకి వెళ్లక తప్పదని వారు వివరిస్తున్నారు


## కమలంలో కన్ఫ్యూజన్....

**హైదరాబాద్ :** 8 మంది ఎంపీలు, 8 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు కేంద్రమంత్రులు..ఓ రేంజ్‌లో హవా ఉండాల్సింది పోయి..అపోజిషన్ డైరెక్షన్‌లో నడుస్తుందట ఆ పార్టీ. ఎప్పుడు ఏ ఇష్యూను ఎత్తుకోవాలో..ఏ సమస్య మీద పోరాడాలో తేల్చుకోలేకపోతున్నారట. పబ్లిక్‌లో ఒక సమస్య మీద చర్చ జరుగుతుంటే..ఆ పార్టీ నేతలు పాత సమస్య మీద నిరసన తెలుపుతున్నారట.బీఆర్ఎస్ పవర్‌లో ఉన్నప్పుడు బీజేపీ దూకుడే వేరు. కేసీఆర్‌ను ఓడించి తామే అధికారంలోకి వస్తామన్నంతగా ఫైట్ చేశారు కమలం లీడర్లు. సీన్ కట్ చేస్తే అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయారు. అయినా గతంలో కంటే రాష్ట్రంలో బీజేపీకి ఎమ్మెల్యేలు, ఎంపీ సీట్లు ఎక్కువే ఉన్నాయి. రాష్ట్రం నుంచి ఇద్దరుకేంద్రమంత్రులు కూడా ఉన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వ వైఖరి మీద పోరాడాల్సినంత గట్టిగా పోరాడటం లేదని బీజేపీ క్యాడరే అసంతృప్తిగా ఉన్నారట. మూడు, నాలుగు నెలలుగా సమస్య ఒకటి అయితే..బీజేపీ పోరాడుతోన్న ఇష్యూ మరొకటిగా మారుతోంది. ఒక సమస్యపై హాట్ హాట్ చర్చ జరుగుతుంటే మరొక సమస్యను కమలనాథులు భుజాన వేసుకోవడం చర్చనీయాంశం అవుతోంది. ఏ ఇష్యూను ఎప్పుడు ఎత్తుకోవాలోకమలం లీడర్ల మధ్య కోఆర్డినేషన్ మిస్ అవుతుందట. తెరమరుగైన సమస్యపై పోరాటానికి కార్యాచరణను తీసుకుంటున్నారట. దానికి ఉదాహరణగా చాలా సమస్యలను పార్టీ నేతలే ప్రస్తావిస్తున్నారట.ఆగస్టు నెలలోరాష్ట్రమంతా రైతు రుణమాఫీపై చర్చ జరుగుతున్న సమయంలో.. బీజేపీ నేతలంతా హర్యానా, జమ్మూ కాశ్మీర్ ఎన్నికల్లో నిమగ్నం అయ్యారు. ఆలస్యంగా రైతు సమస్యలపై ఇందిరాపార్క్ దగ్గర ధర్నా చేశారు బీజేపీ నేతలు. బీజేపీ నేతలు రైతు సమస్యలపై ధర్నా చేస్తున్నప్పుడు రాష్ట్రంలో హైడ్రా ఇష్యూ పీక్స్‌లో ఉంది. కానీ అప్పుడు ఆ సమస్యను పట్టించుకోకుండా రైతుల అంశంపై పోరాటాలు చేశారు బీజేపీ నేతలు. ఇక హైడ్రాపైపోరాటాలు చేయాల్సిన సమయంలో గ్రూప్ వన్ వాయిదా వేయాలంటూ ఛలో సెక్రటేరియట్ నిర్వహించారు. గ్రూప్ వన్ విద్యార్థుల కోసం ధర్నా చేయాల్సిన సమయంలో మూసీ అంశాన్ని ఎత్తుకుని ఇందిరాపార్క్ దగ్గర ధర్నా చేపట్టారు.ఇప్పుడు లేటెస్ట్‌గా రాష్ట్రమంతా లగచర్ల ఫార్మా సిటీ అంశంపై చర్చ జరుగుతోంది. బీజేపీ నేతలు మాత్రం సీఎం రేవంత్ రెడ్డి ఎప్పుడో విసిరిన సవాల్‌ను స్వీకరిస్తూ..ఇప్పుడు మూసీ పరివాహక ప్రాంతాల్లో బస చేసే కార్యాచరణ తీసుకున్నారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో పడుకుంటే మీకు బాధ తెలుస్తుందన్న సీఎం వ్యాఖ్యలపై బీజేపీ ఇప్పుడు స్పందించింది. మూసీ ఏరియాల్లో 20 చోట్ల 20మంది నేతలు బస చేస్తున్నారు. ఇలా ఆలస్యంగా మేల్కొనడానికి కారణం లేకపోలేదంటున్నారు పార్టీ నేతలు. ఒకవైపు జాతీయ పార్టీ ఇచ్చిన కార్యక్రమాలు, మరోవైపు రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలను సమన్వయంచేసుకుని పోరాటాలు చేయడంలో వెనకబడుతున్నారట రాష్ట్ర బీజేపీ నేతలు. అందువల్లే సమస్య ఒకటైతే బీజేపీ చేసే పోరాటం మరొకటి ఉంటుందని పార్టీ కార్యాలయంలోనే టాక్ వినిపిస్తుంది. ఇంతగా బీజేపీ నేతలు బిజీగా ఉండేలా జాతీయ నాయకత్వం అప్పజెప్పిన కార్యాచరణ ఏంటీ అంటే. సభ్యత్వ నమోదు. ఇదే మూడు నెలలుగా పార్టీ నేతలను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. బీజేపీలో ఏ ఇద్దరు నేతలు కలుసుకున్న ఇదే అంశంపై చర్చనడుస్తోంది. మీరు ఎన్ని సభ్యత్వాలు చేయించారంటే.. మీరెన్ని చేయించారని..పార్టీ మెంబర్ షిప్ డ్రైవ్ మీద ఫోకస్ పెట్టారట నేతలు. ఏ జిల్లాలో ఎక్కువ సభ్యత్వ నమోదు జరిగింది.? ఏ ఎంపీ నియోజకవర్గంలో అత్యధిక సభ్యత్వాలు నమోదు అయ్యాయనే అంశంపై పార్టీ నేతలంతా దృష్టి పెట్టారు. దీంతో ప్రజా సమస్యలపై పోరాడాల్సిన నేతలు పార్టీ కార్యక్రమాల్లో నిమగ్నం కావడంతో..లేటెస్ట్ రాజకీయ పరిణామాలపై పోరాడటానికి కోఆర్డినేషన్ మిస్ అవుతోందట. ఇప్పుడు ఇదే కారణంతో మూసీపై సీఎం రేవంత్ చేసిన సవాల్‌ను ఆలస్యంగా స్వీకరించారు




# సైకిల్ తోసుకుంటూ వెళ్తున్న రామ్ పోతినేని

ఈ ఏడాది టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని నటించిన డబుల్ఇస్మార్ట్ భారీ అంచనాల మధ్య విడుదలై డిజాస్టర్ టాక్ తెచ్చుకుంది. దీంతో ఈ సారి రూటు మార్చి సరికొత్త కథతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి ఫేం పీ మహేశ్ బాబు  డైరెక్షన్‌లో సినిమా చేస్తున్నాడని తెలిసిందే. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఈ మూవీ పూజా కార్యక్రమాన్ని నవంబర్ 21న నిర్వహిస్తున్నట్టు తెలియజేస్తూ.. మూవీ లవర్స్ కోసం ప్రీ లుక్ విడుదల చేశారు మేకర్స్. తాజా..కొత్త.. ఇదివరకెన్నడూ చెప్పనిది.. అంటూ సైకిల్‌ను తోసుకుంటూ వెళ్తున్న స్టిల్ షేర్ చేశారు మేకర్స్. సూపర్ టాలెంటెడ్ మహేశ్ బాబుతో పనిచేసేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నానంటూ ట్వీట్ చేశాడు రామ్. కొంతకాలంగా యాక్షన్ సినిమాలతో ప్రేక్షకుల ముందుకొచ్చిన రామ్ ఈ సారి మాత్రం ప్రేక్షకులను కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్లే కథతో రాబోతున్నాడని అర్థమవుతోంది. ఇంతకీ రామ్ కోసం మహేశ్ బాబు ఎలాంటి కథ రెడీ చేశాడనేది సర్వత్రా ఆసక్తికరంగా మారింది. టాలీవుడ్ లీడింగ్ ప్రొడక్షన్ హౌజ్ మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని తెరకెక్కించనుందని తెలుస్తోంది. ఇంతకీ ఇందులో రామ్‌కు జోడీగా ఎవరు కనిపించబోతున్నారన్నది తెలియాల్సి ఉంది.



# షేప్ సెట్ చేసుడు కూడా తెలుసంటోన్న మెకానిక్ రాకీ..

## హైప్ పెంచేస్తున్న విశ్వక్‌సేన్ రిలీజ్ ట్రైలర్

టాలీవుడ్ యాక్టర్ విశ్వక్‌సేన్ కాంపౌండ్ నుంచి వస్తోన్న చిత్రం మెకానిక్ రాకీ (%వీవఎ్ష్ఘఅఱఛ =శీఎఎ%). విశ్వక్ సేన్ 10 (%ఖా% 10)గా తెరకెక్కుతోన్న ఈ మూవీకి రవితేజ ముళ్లపూడి (డెబ్యూ) దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. నవంబర్ 22న గ్రాండ్‌గా థియేటర్లలో విడుదలవుతున్న నేపథ్యంలో ప్రమోషన్స్‌లో భాగంగా ఇప్పటికే ట్రైలర్‌ను విడుదల చేయగా నెట్టింట వైరల్ అవుతోంది. తాజాగా రిలీజ్ ట్రైలర్ లాంచ్ చేశారు. అతన్ని తక్కువ అంచనా వేయొద్దు.. వాడు మెకానిక్.. ఇంజినీర్ కాదు.. ప్రపంచాన్ని కొంచెం చూసి ఉంటాడు.. అంటూ విశ్వక్ సేన్ క్యారెక్టరైజేషన్ ఎలివేట్ చేసే సన్నివేశాలతో సాగుతున్న రిలీజ్ ట్రైలర్ సినిమాపై హైప్ పెంచేస్తుంది. మనకు షేపవుట్ చేసుడే కాదు.. షేప్ సెట్ చేసుడు కూడా తెలుసంటున్నాడు మెకానిక్ రాకీ. ఇప్పటికే లాంచ్ చేసిన గుల్లెడు గుల్లెడు సాంగ్ మ్యూజిక్ లవర్స్‌ను ఇంప్రెస్ చేస్తోంది. ఈ మూవీకి జేక్స్ బిజోయ్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తుండగా.. నరేశ్, వైవా హర్ష, హర్షవర్ధన్, రఘురామ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ మూవీని ఎస్ఆర్‌టీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రామ్ తల్లూరి తెరకెక్కిస్తున్నారు.

# ఆ తేదీనే బచ్చలమల్లి.. అల్లరి నరేశ్ రిలీజ్ లుక్ వచ్చేసింది

అల్లరి నరేశ్ నటిస్తోన్న తాజా ప్రాజెక్ట్ బచ్చలమల్లి సుబ్బు మంగాదేవి దర్శకత్వంలో రూరల్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతోంది. మూవీ లవర్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న విడుదల తేదీపై మేకర్స్ క్లారిటీ ఇచ్చేశారు. ఈ చిత్రం క్రిస్మస్ సెలబ్రేషన్స్‌లో భాగంగా డిసెంబర్ 20న థియేటర్లలో సందడి చేయనుంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ కొత్త పోస్టర్ విడుదల చేశారు మేకర్స్. అల్లరి నరేశ్ సిగరెట్ తాగుతూ సీరియస్ మూడ్‌లో ఉన్న స్టిల్ నెట్టింట వైరల్ అవుతోంది. ముందుగా ఇదే తేదీన నాగచైతన్య నటిస్తోన్న తండేల్ విడుదల కావాల్సి ఉండగా.. వాయిదా వేస్తూ ఫిబ్రవరి 7న విడుదల చేస్తున్నట్టు ప్రకటించారని తెలిసిందే. మొత్తానికి తండేల్ తేదీన వస్తోన్న బచ్చలమల్లి సినిమాను ప్రేక్షకులు ఎలా రిసీవ్ చేసుకుంటారనేది ఆసక్తికరంగా మారింది. రాబోతున్న ఈ మూవీలో అమృతా అయ్యర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. హాస్యా మూవీస్ బ్యానర్‌పై రాజేశ్ దండా, బాలాజీ గుప్తా సంయుక్తంగా తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తున్నాడు. రావు రమేశ్, హరితేజ, ప్రవీణ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.







# సంక్రాంతికి వస్తున్నాం..

## థియేటర్లలోకి వచ్చే టైం చెప్తామంటున్న వెంకటేశ్ టీం

టాలీవుడ్ యాక్టర్ వెంకటేశ్ నటిస్తోన్న తాజా చిత్రం సంక్రాంతికి వస్తున్నాం ఎఫ్2, ఎఫ్3 సినిమాల తర్వాత మరోసారి అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్నాడు. %ఎవఅఎ౨ూఅఱశ్రీ% 3గా వస్తోన్న ఈ మూవీలో మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేశ్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఇప్పటికే విడుదల చేసిన ఈ మూవీ టైటిల్‌తోపాటు ఫస్ట్‌లుక్‌కు మంచి స్పందన వస్తోంది. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో వెంకటేశ్ లుంగీ ధరించి సీరియస్‌గా తుపాకీ పట్టుకుని ఉండగా.. ఓ వైపు ఐశ్వర్య రాజేశ్ చీరలో.. మరోవైపు మీనాక్షి చౌదరి మోడ్రన్ అవతార్‌లో కనిపిస్తోంది. ఈ చిత్రాన్ని 2025లో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతుండగా.. రేపు ప్రెస్‌మీట్‌లో విడుదల తేదీని ప్రకటిస్తామని తెలియజేశారు మేకర్స్. భారీ బడ్జెట్‌తో కామెడీ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా వస్తోన్న ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నాడు. ఈ చిత్రంలో పాపులర్ మరాఠీ యాక్టర్, యానిమల్ ఫేం ఉపేంద్ర లిమాయే , ప్రముఖ తమిళ నటుడు వీటీవీ గణేశ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ట్రయాంగిల్ క్రైమ్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రాన్ని దిల్ రాజు సమర్పణలో శిరీష్ నిర్మిస్తున్నారు.



# పుష్ప 2 ది రూల్ రిలీజ్ ఆన్ ది వే

## తెలుగు ప్రేక్షకులకు బ్యాడ్ న్యూస్..!

టాలీవుడ్ స్టార్ యాక్టర్ అల్లు అర్జున్ కాంపౌండ్ నుంచి త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న పాన్ ఇండియా చిత్రం పుష్ప 2 ది రూల్ సుకుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ ఫ్రాంచైజీ మూవీని 2024 డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది టీం. ఈ నేపథ్యంలో ప్రీక్వెల్ పుష్ప ది రైజ్ నవంబర్ 22న రీరిలీజ్‌కు రెడీ అవుతోంది. అయితే ఇందులో ఓ ట్విస్ట్ ఇస్తూ తెలుగు ప్రేక్షకులకు నిరాశ కలిగించే వార్త బయటకు వచ్చింది. రీరిలీజ్ కేవలం హిందీలో మాత్రం ఉండబోతుందట. ప్రస్తుతానికి తెలుగు వెర్షన్‌ను విడుదల చేసే ప్లాన్ ఏం లేదని ఫిలిం నగర్ సర్కిల్ ఇన్‌సైడ్ టాక్. సీక్వెల్‌కు ముందు ప్రీక్వెల్‌ను మరోసారి బిగ్ స్క్రీన్స్‌పై వీక్షించాలని ఆసక్తిగా ఎదురుచూస్తున్న మూవీ లవర్స్‌కు నిరాశనే మిగిల్చింది. ఈ నేపథ్యంలో ఒరిజినల్ వెర్షన్‌ను కూడా రీరిలీజ్ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు మూవీ లవర్స్. సీక్వెల్‌లో కన్నడ భామ రష్మిక మందన్నా మరోసారి శ్రీవల్లిగా సందడి చేయనుండగా.. ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ తెరకెక్కిస్తోన్న ఈ చిత్రానికి రాక్‌స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

Ediited Printed & Published Mekkonda Premraj  on behalf MPR publications and Printed  RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,